



# విజయభాను







హైదరాబాద్, ఆదివారం 22-10-2017 | VIJAYABHANU DAILY HYDERABAD EDITION | సంపుటి : 37 సంచిక : 38 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# అమరవీరులకు ఘననివాళి



**దేశవ్యాప్తంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం**

**అమరుల సేవలు గుర్తు చేసుకుంటూ నివాళులు**

న్యూఢిల్లీ : పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా అమరవీరులకు హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. ఢిల్లీలోని పోలీస్ మెమోరియల్ గ్రౌండ్‌లోని స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాలను దేశం మరిచిపోదని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, కర్నాటక సహా ఇతర రాష్ట్రాల్లోనూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం ఘనంగా జరిగింది. ఆయా ముఖ్యమంత్రులు పరేడ్‌లో పాల్గొన్ని అమర పోలీసులకు అంజలి ఘటించారు.

***పోలీస్ కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత***

విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరులకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నివాళి అర్పించారు. అమరుల స్ఫూర్తితో పోలీసులు తమ విధులకు

తరువాయి 2లో

# అభివృద్ధి నిరోధకులు కాంగీవాదులు

- మా బాస్‌లు గల్లీలోనే ఉన్నారు
- ఇది ప్రజలు గమనించాలి - మంత్రి కేటీఆర్




బన్సీలాల్‌పేట్: పేదల కన్నీళ్లు తుడవడానికి, వారి ముఖంలో చిరునవ్వు చూడడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతం కృషి చేస్తున్నారు. పేదలు ఆత్మగౌరవంతో బతికేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. మీ ఆశీర్వాదం ఇట్లనే ఉంటే..!! మరిన్ని కార్యక్రమాలు చేస్తాం. విద్యుత్తు, మంచినీటి సమస్య తీరింది. రెండు పడక గదుల ఇళ్లు నిర్మించుకుంటున్నాం, ఫంక్షన్ హాళ్లు, మోడల్ మార్కెట్లు పూర్తవుతున్నాయి. మీరు సల్లగుండాలే బిడ్డా అని జనం ఆశీర్వదిస్తున్నరు... ఇంతకు మించి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమేముంది..?

ప్రతిఒక్కరూ సౌకర్యవంతమైన జీవితం పొందాలన్న సంకల్పంతో పలు సౌకర్యాలు కల్పిస్తున్నాం. చౌకబారు ప్రకటనలు

తరువాయి 2లో

## కోటి దిపోత్సవం 22 నుంచి



కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఎన్‌టీఆర్ స్టేడియంలో ఈ నెల 22 నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు కోటి దీపోత్సవం జరగనుంది. 15 రోజులపాటు వైభవంగా ఉత్సవాలను నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

--కవాడిగూడ

## వెంకయ్యకు రాష్ట్రపతి, ప్రధాని పరామర్శ

దిల్లీ: ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు ఎయిమ్స్ వైద్యులు యాంజియోప్లాస్టీ చికిత్స నిర్వహించారు. సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం ఆయన నిన్న ఎయిమ్స్‌లో చేరిన విషయం తెలిసిందే. వైద్య పరీక్షల్లో భాగంగా శనివారం ఉదయం వైద్యులు ఆయనకు ఈ చికిత్స చేశారు. మూడు రోజులపాటు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. వెంకయ్యకు ప్రొఫెసర్ బలరాం నేతృత్వంలోని వైద్య బృందం స్టెంట్ వేసింది. యాంజియోప్లాస్టీ చికిత్స చేయించుకున్న వెంకయ్య నాయుడుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్‌లో పరామర్శించారు.



## బ్యాంకు ఖాతాలకు ఆధార్ తప్పనిసరి..

### స్పష్టం చేసిన ఆర్‌బీఐ



ముంబయి: బ్యాంకు ఖాతాలకు ఆధార్‌ను అనుసంధానం చేయడం తప్పనిసరి కాదంటూ వస్తున్న వార్తలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శనివారం స్పందించింది. ఈ వార్తలు నమ్మొద్దని.. మనీలాండరింగ్‌ను నివారించేందుకు ఆధార్‌ను తప్పనిసరి చేసినట్లు ఆర్‌బీఐ స్పష్టం చేసింది. డిసెంబర్ 31లోగా ఖాతాదారులు ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాలని సూచించింది.

ఇటీవల ఆధార్ అనుసంధానంపై ఒక సంస్థ స.హ.చట్టం కింద ప్రశ్నించింది. ఇందులో బ్యాంకు ఖాతాలకు ఆధార్ తప్పనిసరి కాదంటూ సమాధానం వచ్చిందని కొన్ని మీడియాసంస్థల నుంచి వార్తలు వచ్చాయి. అసలు అనుసంధానం చేసుకోవాలంటూ ఆర్‌బీఐ ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదని సమాధానంలో పేర్కొన్నట్లు ఆ సంస్థ తెలిపింది. దీంతో స్పందించిన ఆర్‌బీఐ పైవిధంగా స్పష్టతనిచ్చింది. ఆధార్ తప్పనిసరే అని.. గడువులోగా అనుసంధానం చేసుకోవాలని పేర్కొంది. అయితే కొన్ని చిన్న ఖాతాలకు మాత్రం మినహాయింపు కల్పించినట్లు తెలిపింది.

## గుజరాత్‌లో కాంగ్రెస్ కొత్త వ్యూహం

- హార్ధిక్ పటేల్, మేవాని, ఠాకూర్‌లకు ఆహ్వానం
- ఇతర పార్టీలను పిలిచిన కాంగ్రెస్

అహ్మదాబాద్ : గుజరాత్‌లో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. అందులో భాగంగా రాష్ట్ర బీజేపీ ప్రభుత్వానికి వివిధ ఉద్యమాల రూపంలో చుక్కలు చూపించిన హార్ధిక్ పటేల్, జిగ్నేష్ మేవాని, అల్పేష్ ఠాకూర్‌లను కలుపునే ప్రయత్నాలను కాంగ్రెస్ మొదలు పెట్టింది. పటేల్, ఠాకూర్, మేవార్‌లు వారి సామాజిక వర్గాల కోసం

తరువాయి 2లో



## హైదరాబాద్‌లో స్వల్ప భూప్రకంపనలు



హైదరాబాద్: నగరంలో శనివారం తెల్లవారుజామున స్వల్పంగా భూమి కంపించింది. యూసఫ్‌గూడ చెక్‌పోస్ట్ నుంచి బోరబండ వైపు వెళ్లే రూట్‌లో ఉన్న ప్రాంతాలు స్వల్పంగా కంపించాయి. రహ్మత్‌నగర్ డివిజన్‌లోని హెచ్‌ఎఫ్ నగర్, ఇందిరా నగర్, ప్రతిభా నగర్ ప్రాంతాల్లో ఉదయం 3 నుంచి 3.30 ప్రాంతంలో భూమి కంపించినట్లు స్థానికులు తెలిపారు. భూప్రకంపనల వల్ల ఎవ్వరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. భూమి కంపించిన ప్రాంతాల్లో ఉదయం ఎమ్మార్వో సైదులు, కార్పొరేటర్ షఫీ పర్యటించి స్థానికుల నుంచి వివరాలు సేకరించారు.

## టీఆర్‌టీ నోటిఫికేషన్

హైదరాబాద్: తెలంగాణలో ఉపాధ్యాయ నిరుద్యోగులు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్‌టీ) ప్రకటన విడుదలైంది. ఈ ప్రకటనను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శనివారం సాయంత్రం విడుదల చేసింది. టీఆర్‌టీ ద్వారా 8,792 ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి టీఎస్‌పీఎస్సీ మొత్తం ఐదు నోటిఫికేషన్లను విడుదల చేసింది. టీఆర్‌టీ ప్రీక్షు సుమారు నాలుగు లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యే అవకాశాలు ఉన్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు.

***ఫిబ్రవరిలో పరీక్ష తేదీలు ప్రకటన***

స్కూల్ అసిస్టెంట్లు 1941, పీఈటీ 416 పోస్టులు, స్కూల్ అసిస్టెంట్లు (వ్యాయామ విద్య) 9, భాషా పండితులు 1011, ఎస్‌జీటీ 5,415 పోస్టుల చొప్పున భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు విడుదల చేశారు. ఈ నెల 30 నుంచి నవంబర్ 30 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి రెండో వారంలో

తరువాయి 2లో

## రాహుల్ ట్వీట్ల గుట్టు రట్టు

న్యూఢిల్లీ : కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ ఇటీవల సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా కనిపిస్తున్నారు. దీని వెనుక ఆయన సొంత తెలివి లేదని తెలుస్తోంది. ఓ వార్తా సంస్థ కథనం ప్రకారం ఆయన ట్వీట్లకు కృత్రిమ ఫాలోయర్లు ఉన్నారు. బీజేపీపై దాడి చేసేందుకు అమెరికా, రష్యా, కజకిస్థాన్, ఇండోనేషియా వంటి దేశాల నుంచి ట్వీట్లు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. బీజేపీతోపాటు కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ కూడా రాహుల్ ట్వీట్ల వార్‌పై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఆఫీస్ ఆఫ్ ఆర్‌జీ అనే ట్విటర్

తరువాయి 2లో

### టేకిట్-ఈజీ



పోలీసు అమరవీరుల దినోత్సవంనాడు ఇంత దారుణమా!

## నాలుగు వరుసల రహదారి ఏర్పాటుకు పరిశీలన



కరీంనగర్ : జిల్లాలో భారీ వాహన రాకపోకలతో రద్దీగా ఉండే కరీంనగర్-వేములవాడ ప్రధాన రహదారి నాలుగు వరుసల రహదారిగా మారేందుకు రంగం సిద్ధమైంది. కరీంనగర్ శివారులోని పద్మనగర్ నుంచి మొదలుకుని ఒద్యారం శివారు వరకు సుమారు 14 కి.మీ మేర నాలుగు వరుసల దారిగా విస్తరించనున్నారు. ఈ మేరకు కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్థానిక నాయకులతో కలిసి నాలుగు వరుసలుగా విస్తరించనున్న కరీంనగర్-వేములవాడ రోడ్డును ఆసిఫ్‌నగర్ కూడలి వద్ద పరిశీలించారు. ఎంపీ మాట్లాడుతూ కరీంనగర్-వేములవాడ ప్రధాన రహదారి వెంట ఉన్న గ్రామాల్లో సుమారు 200 గ్రానైట్ కటింగ్ ఫ్యాక్టరీలు, గ్రానైట్ క్వారీలు, అనుబంధ పరిశ్రమలు ఉన్నాయి. రద్దీ పెరగడం, రహదారి ఇరుకుగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నాలుగు వరుసల

తరువాయి 2లో




# వెల్లివిరిసిన మతసామరస్యం



ఉడుపి : శ్రీకృష్ణ మఠంలో ముస్లిం సోదరులు దీపావళి వేడుకల్ని ఘనంగా నిర్వ హించారు. ఇటీవల పెజావర మఠాధిపతి విశ్వే శ్వరతీర్థ మఠంలో రంజాన్ వేడు కల్ని నిర్వహించిన విషయం తెలి సిందే. ఆ సమ యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కూడా ఇచ్చారు. మతసామరస్యానికి చిహ్నంగా ఇలా చేసినట్లు ఆయన సమర్థించుకున్నారు కూడా. ఇప్పు డు ముస్లిం సోదరులు బాణసంచా కాల్చి తాము కూడా మతసామరస్యానికి ప్రాధా న్యం ఇస్తున్నట్లు ప్రకటించారు. మఠంలో దీపావళి సందర్భంగా బలి చక్రవర్తి వర్ణచిత్రాన్ని గీసి పెజావర మఠాధిపతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపావళి రోజున ఇలా చేయడం మఠంలో సంప్రదాయంగా వస్తోంది.

# వైభవంగా కందషష్టి ఉత్సవాలు

తిరువళ్ళూరు : తిరువళ్ళూరు, పరిసర ప్రాంతాల్లోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయాలలో కందషష్టి ఉత్సవాలు వైభవంగా ప్రారంభ మయ్యాయి. ఏటా దీపావళి ముగిసిన రెండో రోజు నుంచి స్వామి ఆలయాల్లో ఏడు రోజుల పాటు కందషష్టి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. జిల్లాలో ప్రసిద్ధి గాంచిన తిరుత్తణి షణ్ముగస్వామి ఆలయంలో మూలవిరాటుకు విశేష అభిషేకాలు, తిరుమంజన సేవ నిర్వహిం చారు. వల్లి దేవయాని సమేత ఉత్సవ షణ్ముగ స్వామిని కావడి మండపంలో కొలువు తీర్చారు. తొలి రోజు ఉత్సవంలో భాగంగా లక్షార్చన నిర్వ హించారు. పది గంటల నుంచి మూల విరాటుకు పుష్పం, పట్టు, సువర్ణ కవచం, తిరునాభరణం, వెండి కవచం, చందనకాపు అలంకరణలు చేసి ప్రత్యేక దీపారాధనలు చేశారు. తిరుత్తణి ఎమ్మెల్యే నరసింహన్, ఆలయ తక్కార్ జయశంకర్, ఆలయ నిర్వ హణాధిగకారి గణేశన్ లక్షార్చన ఉత్సవంలో పాల్గొన్నారు.

ఈనెల 25వ తేదీ సాయంత్రం 5 గంటలకు మూల విరాటుకు పుష్పాంజలి, 26 ఉదయం తిరుకళ్యాణోత్సవంతో కందషష్టి ముగుస్తుందని అధికారి గణేశన్ తెలిపారు. తిరుత్తణి ఉప ఆలయాలైన కోట ఆర్ముగస్వామి, తీర్థీశ్వరస్వామి ఆలయాలు, తిరుప్పాచ్చూరులోని వాశీస్వరస్వామి ఆలయం, సోమస్కందస్వామి ఆలయాల్లో ఉదయం లక్షా ర్చనలు నిర్వ హించారు. ఆలయాలు భక్తజనంతో కిటకిట లాడాయి.

# ఒడిశాలో రిడ్లీల పరిశోధనా కేంద్రం



గోపాలపూర్ : ఒడిశాలో ఆలివ్‌రిడ్లీల పరి శోధనా కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అరుదైన ఈ సాగర ప్రాణులు రాష్ట్రంలోని పురుణాబొంధొ(గంజాం జిల్లా రుషి కుల్యా ముఖద్వారం), గహీర్‌మత (కేంద్రపడ జిల్లా దేవీ ముఖద్వారం) తీర ప్రాంతాలను పునరుత్పత్తి కేంద్రాలుగా ఎంపిక చేసుకున్న సంగతి విదితమే. దీన్ని దృష్టిలో పెట్టుకున్న అటవీశాఖ తాబేళ్ల భద్రతకు విస్తృత చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో సచివాలయంలో ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఆదిత్యప్రసాద్‌పాఢి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటైంది. వన్యప్రాణి ప్రధాన సంరక్షకుడు సందీప్‌త్రిపాఠి, శాఖ ప్రత్యేక కార్యదర్శి సురేష్‌మహాపాత్ర్, కోస్ట్‌గార్డ్, ఓడరేవు ప్రతినిధులు పాల్గొన్న సమావేశంలో కీలక నిర్ణయాలు జరిగాయి. 2016-17లో పునరు త్పత్తికిగాను 9.75 లక్షల రిడ్లీలు ఒడిశా తీరానికి చేరుకున్నాయని త్రిపాఠి వివరిం చారు. 2017-18లో ఈ సంఖ్య మరింత పెరుగుతుందన్న అంచ నాతో తాబేళ్ల భద్రతకు మరిన్ని చర్యలు తీసుకోవాలని నిర్ణయిం చారు. 480 కిలోమీటర్ల తీరానికి గాను నవంబరు 1 నుంచి మే వరకు తాబేళ్ల సంగమం, గుడ్లు పెట్ట డం, గుడ్ల నుంచి బుల్లి రిడ్లీలు బాహ్య ప్రపంచం లోకి రావడం వంటి అరుదైన ప్రక్రి యలు కొనసాగు తాయి. ఈ వ్యవధిలో రిడ్లీలు సంచరించే తీరాలను నో ఫిషింగ్ జోన్‌లుగా ప్రకటించిన ప్రభుత్వం ఈ ఏడాది 62 భద్రతా శిబిరాలు ప్రారంభిస్తున్నట్లు త్రిపాఠి చెప్పారు. కోస్ట్‌గార్డ్, పరదీప్, గోపాలపూర్, ధమ్రా ఓడరేవు, మత్స్యకార యువకులు, ఇతర సేవాసంస్థల సేవలు వినియోగించుకుంటా మన్నారు.

సమావేశం అనంతరం సీఎస్ పాఢి విలేకర్లతో మాట్లాడుతూ వేల కిలోమీటర్లు సాగర మార్గంలో ప్రయాణించి పునరుత్పత్తికి ఒడిశా తీరానికి ఏటా చేరుకుంటున్న రిడ్లీలకు సంబంధించి పరి శోధనలు అవసరం. పరిశోధనా కేంద్రం ఏర్పాటు రుషికుల్యా ప్రాంతంలో ఏర్పాటు చేయాలా? లేక దేవీ ముఖద్వారం పరిధిలోనా? అన్న విషయమై త్వరలో స్పష్టత వస్తుందన్నారు.మరిన్ని ఆసక్తి కరమైన అంశాలు వెలుగులోకొస్తాయని చెప్పారు.

# లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలి: తిరుమా

కోయంబత్తూరు : రాష్ట్రంలో డెంగీ జ్వరాల పరిస్థితిపై సర్కారు లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని వీసీకే నేత తిరుమావళవన్ కోరారు. కోయంబత్తూరు విమానాశ్రయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ...

ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. రోజురోజుకీ డెంగీ బారిన పడుతున్న వారి సంఖ్య ఎక్కువ అవుతోందన్నారు.

ఇటీవల కేంద్ర బృందం రాష్ట్రానికి వచ్చినా అది కేవలం కంటి తుడుపు చర్య మాత్రమేనని వ్యాఖ్యానించారు.

ఈ జ్వరంతో ఎంత మంది మృతి చెందారు? నివారణకు తీసుకుంటున్న చర్యలేంటి? వంటి వాటిపై రాత పూర్వకంగా వివరాలు అందిం చాలని కోరారు.

# హంపీ స్మారకాల వైపు వారసత్వ నడక

సపేటె : కేంద్ర, రాష్ట్ర పర్యాటక శాఖలు సంయుక్తంగా హంపీ పర్యటన పర్వ పేరిట స్మారకాల వైపు వారసత్వ నడక కార్యక్రమాన్ని చేపట్టాయి. ఉగ్రనరసింహ ఆలయం వద్ద రాష్ట్ర పర్యాటక శాఖ ఉపసంచాలకుడు మోతీలాల్ లమాణి కార్యక్రమాన్ని ప్రారం భించారు. స్థానికులు, మార్గదర్శకులు, హంపీ అభివృద్ధి ప్రాధికారం సిబ్బంది ఈ నడకలో పాల్గొన్నారు. ఉగ్రనరసింహ ఆలయం నుంచి బడవిలింగ, కృష్ణ ఆలయం, సాసివెకాళు గణేశ, హేమకూట, విరూపాక్షేశ్వర ఆలయాల గుండా ఎదురుబసవణ్ణ మంటపానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అధికారి మోతీలాల్ లమాణి మాట్లా డుతూ మన స్మారకాలను పరిచయం చేసే దిశలో ఈ వారసత్వ నడక కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. హంపీ ఉత్సవాలు దగ్గరపడుతున్నాయి. పర్యాటక సీజన్ కూడా ఆరంభమైంది. దీంతో స్మారక సంపదను ప్రతిఒక్కరికి పరిచయం చేసే దిశలో ఈ కార్యక్రమం ఎంతో ఉపకరిస్తుందన్నారు. స్మారకాల పరిచయం, వాటి సంరక్షణ చాలా అవసరమని నొక్కిపలికారు.

ఖ్యాతిని కాపాడుకోవడం మనందరి కర్తవ్యం

పపంచ ప్రఖ్యాత హంపీ పర్యాటక ప్రాంతాన్ని కాపాడుకోవటం మనందరి కర్తవ్యమని బళ్లారి జిల్లా అధికారి డాక్టర్ రామ్‌ప్రశాత్ మనోహర్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర పర్యాటక శాఖలుఇక్కడ ఏర్పాటు చేసిన పర్యాటన్ పర్వ్ కార్యక్రమం సందర్భంగా ఎదురుబసవణ్ణ మంటపంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్య క్రమాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచ వారసత్వ జాబితాలో 1986లోనే యునెస్కోవారు హంపీని చేర్చారు. అది మన ఘనత అని కొనియాడారు. ఎమ్మెల్యే ఆనంద్‌సింగ్ మాట్లాడుతూ.. హంపీలో ప్రతీ శిల ఓ కథ చెబుతుంది. మన పూర్వి కులు చెక్కిన ఈ అపురూప శిల్పకళను కాపాడుకోవాల్సి ఉంద న్నారు. అనంతరం బళ్లారి, ఆనెగుంది, సపేటె కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు మనోరంజకంగా జరిగాయి.

# జలంధరకు సాహితీ పురస్కారం

వేళచ్చేరి : పద్య కవిత, బాల సాహిత్యం, కథ, కథానిక, నవల, సాహిత్య విమర్శ, అనువాదం తదితర తెలుగు సాహిత్యం వివిధ ప్రక్రియలలోని గ్రంథాలకు తెలుగు విశ్వవిద్యాలయం 2015 సంవత్సరానికిగాను పురస్కారాలను ప్రకటించింది. ఉత్తమ గ్రంథ విభాగంలో చెన్నైకు చెందిన ప్రముఖ రచయిత్రి జలంధర చంద్రమోహన్ రాసిన పున్నాగపూలు నవల సాహితీ పురస్కారానికి ఎంపికయింది. దీని కింద రూ. 20,116 నగదు బహుమతి ఇవ్వ నున్నట్టు ఉపకులపతి ఎస్వీ సత్యనారాయణ వెల్లడించారు. త్వరలో హైదరాబాద్‌లోని విశ్వ విద్యాలయ ప్రాంగణంలో జరగ నున్న కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేయనున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు సాహిత్య ప్రపంచంలో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన పురస్కారానికి తన రచనను ఎంపిక చేయడంపై జలంధర ఆనందం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో బ్రిటీష్ తరహా పాలన కొనసాగుతోంది


కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్



భువనేశ్వర్ : బీఎంసీ ఆధ్వర్యంలో భువనేశ్వర్ పీఎంజీతోపాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట కూడా ఆందోళనలు నిర్వహించారు. కటక్‌లో వర్షానికి సైతం లెక్కచేయకుండా వందలాది అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయ కులు గంటలపాటు ధర్నా కొనసాగించారు. 12 డిమాండ్ల పరి ష్కారం కోరుతూ బీఎంఎస్ అనుబంధ

ఆల్ ఒడిశా అంగనవాడీ వర్కర్స్ సంఘం చేబట్టిన ఈ ఆందోళన కొనసాగుతుంది. ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఇటీ వల అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల జీతాలు పెంచుతామని ప్రకటించిన తర్వాత కొన్ని సంఘాలు ఆందోళనలు విరమించినా బీఎంఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన ఆగలేదు. బీఎంఎస్ నేత బసంత సాహు మాట్లాడుతూ కార్యకర్తలు, సహాయ కులు వారంరోజుల్లో విధుల్లో చేరకపోతే చర్యలు తీసుకుంటామని మంత్రి ప్రఫుల్ల సామల్ బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఆందోళన నిర్వ హిస్తున్న సంఘాలను విభజించేందుకు బిజద నేత సుభాష్ సింగ్ యత్నిస్తున్నారన్నారు. ఈ ఆందోళనలపై కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భువనేశ్వర్‌లో మీడియాతో మట్లాడుతూ అంగనవాడీ కార్యకర్తలు రాష్ట్రానికి ఎంతో అవసరమని, రేయిం బవళ్లు కష్టపడు తున్నారని, వారికి పనికి తగ్గ జీతాలు ఇవ్వాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో బ్రిటీష్ కాలంనాటి పాలన కొనసాగు తోందని, ప్రభుత్వం వ్యతిరేకంగా పెదవి విప్పిన వారిని బెదిరించి, భయపెడుతున్నారని ఆరోపించారు. ఈ తరహా పాలన కొన్నాళ్లు మాత్రమేనన్నారు.

# పురాతన శిలాశాసనం లభ్యం



చెన్నై : రామనాథపురం జిల్లాలో సేతుపతుల కాలం నాటి శిలాశాసనం, చోళుల కాలం నాటి రెండు శిలలు వెలుగుచూశాయి. రామనాథపురం జిల్లా తిరువాడనైలో రామనాథపురం పురావస్తు పరిశోధన సంస్థ ఛైర్మన్ రాజగురు, సమన్వయకర్త విమల్‌రాజ్ తదితరులు పరిశోధనలు చేపట్టారు. ఆ సమయంలో మేల అరుం బూర్ గ్రామానికి చెందిన పెద్దయ్య అనే వ్యక్తి ఇచ్చిన సమాచారంతో ఆ గ్రామంలోని ప్రాచీన కూత్తపెరుమాళ్ అయ్యనార్ ఆలయం, దాని ప్రాంగణంలో పరిశీలించారు. ఆలయ కొలను గట్టులో శూల శిలాశాసనం లభించింది. దీని గురించి రాజగురు మాట్లాడుతూ... 2.5 అడుగుల పొడవు, అడుగు వెడల్పు ఉన్న ఈ శిలాశాసనం మధ్యలో త్రిశూలం ఉందన్నారు. దానికి కుడి, ఎడమ భాగాల్లో సూర్యుడు, వెనుక వైపు ఇతర శిల్పాలు చెక్కి ఉన్నాయని తెలిపారు. ఈ శిలాశాసనంలో క్రీ.పూ 1711 నుంచి క్రీ.పూ 1725వ ఏడాది వరకు సేతు దేశాన్ని ఏలిన ముత్తు విజయరఘునాథ సేతుపతి పేరిట విళత్తూర్ తిరువినాపిళ్ళైఅనే వ్యక్తి పుల్లుకుడిలోని కైలాసనాథస్వామి ఆలయానికి అరుంబూరు లోని స్థలాన్ని దానంగా ఇచ్చినట్టు ఉందని పేర్కొన్నారు. ఇందులోని సమాచారం, ఇతర పేర్లు పరోక్షంగా రాసి ఉన్నాయని, రాజు పేరు విజయ రఘునాథ సేతుపతి కాత్త దేవర్‌గా ఉందన్నారు. దానంగా ఇచ్చిన భూమి ఎక్కడుందనే సమాచారం లేదని, అయితే ఇలాంటి శిలాశాసనాలను దానంగా ఇచ్చిన భూమి సరిహద్దుల్లో నాటడం ఆనవాయితీ అని చెప్పారు. ఇలా దానంగా ఇచ్చిన భూమి మేల ఆంబూర్‌లో శూలశిలాశాసనం ఉన్న స్థలమే కావచ్చని అభిప్రాయపడ్డారు. తమిళ సంవత్సరం విహారి తై% నెల 26న దానంగా ఇచ్చినట్టు ఉందని, ఇది ఆంగ్ల కాలమానం ప్రకారం క్రీ.శ 1720 అని తెలిపారు.

ఈ శిలాశాసనంలో 32 వరుసల సమాచారం పొందు పరిచారని, అందులోని ప్రతి వరుస రెండు, మూడు అక్షరాలతో ఉందని పేర్కొన్నారు. సేతుపతుల కాలానికి చెందిన తొలి శూలశిలాశాసనం ఇదేనని తెలిపారు. మేల ఆరుంబూర్ ఉత్తమపాండీశ్వర ఆలయం వెనుక మరో శూలశిల, కరుప్పస్వామి ఆలయం కొలనులో ఇంకొకటి లభించాయని చెప్పారు. ఇవి చోళు ల శైలిలో ఉన్నాయని పేర్కొన్నారు. ఇందులో ఎలాంటి శాసనాలు రాయలేదని వివరించారు.

## నేల వేప కషాయంపై వివరణ ఇస్తాం

సేలం : ప్రజలకు అంది స్తున్న నేలవేప కషా యంతో ఇబ్బందులేమీ లేవని వివరణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ రాధా కృష్ణన్ పేర్కొన్నారు. సేలం జిల్లాలోని పలు గ్రామాలకు కలెక్టర్ రోహిణి ఆధ్వర్యంలో ఆయన వెళ్లారు. ఇంటింటికి తిరిగి డెంగీ నియంత్రణ చర్య లను పరిశీలించారు. ప్రజలకు పలు సూచనలు, సలహా లిచ్చారు. ఈ సంద ర్భంగా ఆయన విలేకర్లతో మాట్లా డుతూ... నేలవేప కషా యం వ్యాధి నిరోధక శక్తిని పెంచు తుందన్నారు. ఈ రసం పంపి ణీతో జ్వర బాధితులు త్వరలో కోలుకుంటున్నారని వెల్లడిం చారు. బర్డ్‌ఫ్లూను కూడా దీంతోనే నయం చేశామని గుర్తు చేశారు. చైనా లాంటి దేశాలలో నేలవేప కషాయం అందిస్తున్నారని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## అభివృద్ధి నిరోధకులు కాంగీవాదులు

చేసి రాజకీయ లబ్ధి పొందాలనుకునే పార్టీలకు, నేతలకు తాము సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని, ప్రజలకే తాము జవాబుదారీ అని ప్రతిపక్షాలపై మంత్రి కేటీఆర్ విరుచుకుపడ్డారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో రూ.60 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రులు తలసాని, పద్మారావు, మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్సీ మైనంపల్లి హనుమంతరావుతో కలిసి కేటీఆర్ శంకుస్థాపనలు చేశారు. రాంగోపాల్‌పేట నుంచి బన్సీలాల్‌పేట చేరుకున్న మంత్రి కేటీఆర్‌కు పార్టీ నాయకులు, శ్రేణులు స్వాగతం పలికారు. గాంధీనగర్ ఠాణా సమీపంలో రూ.3 కోట్లతో నిర్మించిన మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన అనంతరం సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. విశ్వనగరాన్ని విష నగరం చేశామని కాంగ్రెసోళ్లు మాట్లాడుతున్నారని, 50 ఏళ్లుగా ఆయా పార్టీలు నగరాన్ని నాశనం చేశాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన మూడేళ్లలోనే ఆ పాపాలన్నింటినీ కడిగేయాలనడం ఎలా సాధ్యమని ప్రజలు ఒక్కసారి గమనించాలని విజ్ఞప్తి చేశారు. హుస్సేన్‌సాగర్‌ను ఆనుకొని ఉన్న అంబేద్కర్‌నగర్ బస్తీలో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలు సాఫీగా సాగకుండా.. ఎప్పుడూ దిల్లీకే పరిమితమయ్యే మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు కోర్టుకెళ్లి అడ్డుపడుతున్నారని విమర్శించారు. మా బాస్‌లు దిల్లీలో లేరని, బన్సీలాల్‌పేటలోని గల్లీలోనే ఉన్నారన్నారు. పేద ప్రజల కోసం బన్సీలాల్‌పేటలో నిర్మించిన ఫంక్షన్‌హాలును బాబూ జగ్జీవన్‌రామ్ అంబేడ్కర్ భవన్‌గా పిలవనున్నట్లు తెలిపారు. ఈ భవనంలో శుభకార్యాలు నిర్వహించే నిమిత్తం మంత్రి తలసాని రూ.15 లక్షలు వెచ్చించి వంటపాత్రలు, కుర్చీలు, టేబుళ్లు తదితర సామగ్రిని విరాళంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. బల్దియా కమిషనర్ జనార్దన్‌రెడ్డి, కార్పొరేటర్లు కె.హేమలత, ఎ.అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు వరుసల రహదారి ఏర్పాటుకు పరిశీలన

రహదారికి ప్రతిపాదించారని అన్నారు. ఇక్కడ ట్రక్ పార్కింగ్ సౌకర్యం కూడా కల్పిస్తామన్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ గతంలో కరీంనగర్ నుంచి అరగంటలో వేములవాడకు చేరుకునే వాళ్లం... ఇప్పుడు గంటన్నర సమయం పడుతోంది. ఈ పరిస్థితిని మంత్రి కేటీఆర్‌కు విన్నవించగా.. నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారన్నారు. మంత్రి ఈటల రాజేందర్, ఎంపీ వినోద్‌కుమార్‌తో కలిసి పరిశీలన చేసి స్థల లభ్యత, విస్తరణ విధానంపై నివేదిక ఇవ్వాలని కోరగా శుక్రవారం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలన చేసినట్లు చెప్పారు. ఎంపీపీ వాసాల రమేష్, జడ్పీటీసీ సభ్యులు ఎడ్ల శ్రీనివాస్, ఆర్‌అండ్‌బీ ఈఈ రాఘవాచార్యులు, డీఈ నరసింహచారి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## అమరవీరులకు ఘన నివాళి

పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. పోలీస్ కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. తెలంగాణ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్ర పోలీసులు నెంబర్‌వన్ స్థానంలో ఉన్నారన్నారు. రూ.వెయ్యికోట్లతో పోలీస్ డిపార్ట్‌మెంట్‌ను బలోపేతం చేస్తామని తెలిపారు. మహిళా భద్రత కోసం షీ టీమ్స్, కల్తీని నివారించేందుకు స్పెషల్ టీంలతో తనిఖీలు చేపట్టనున్నట్లు నాయిని పేర్కొన్నారు. గోషామహల్ లో జరిగిన పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో డీజీపీ అనురాగ్ శర్మ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

***పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండ: చినరాజప్ప***

పోలీస్ అమరవీరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. శనివారం విజయవాడలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హోంమంత్రి మాట్లాడుతూ... సంఘ విద్రోహ శక్తులనుంచి పోలీసులు రక్షణ కల్పిస్తున్నారన్నారు. అలాగే పోలీస్‌శాఖలో సాంకేతికత వినియోగించి మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. పోలీసులను కుటుంబ సభ్యుడిగా ప్రజలు భావించాలని, సమాజ క్షేమం కోసం పోలీసుల త్యాగం వెల కట్టలేనిదని చినరాజప్ప పేర్కొన్నారు.

## గుజరాత్‌లో కాంగ్రెస్ కొత్త వ్యూహం

గుజరాత్‌లో భీకరమైన ఉద్యమాలు చేసిన చరిత్ర ఉంది. ఈ నేపథ్యంలో వీరిని కలుపుకుని గుజరాత్ ఎన్నికలకు వెళితే సానుకూల ఫలితాలు వస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది.

చేతులు కలుపుదాం

హార్థిక్ పటేల్ ఎన్నికల్లో పోటీ చేస్తానంటే.. టిక్కెట్ ఇచ్చేందుకు తాము సిద్ధమని, అందులో సందేహం లేదని గుజరాత్ పీసీసీ చీఫ్ భరత్ సిన్హా సోలంకి చెప్పారు. అదే విధంగా దళితుల కోసం ఉద్యమాలు చేసిన జిగ్నేష్ మేవాని, అవినీతి, మద్యంపై పోరాటాలు చేసిన ఠాకూర్‌లు కాంగ్రెస్‌తో చేతులు కలపాలని ఆయన పిలుపునిచ్చారు. పటేల్ సామాజిక?వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలంటే హార్థిక్ పటేల్ చేసిన ఉద్యమం.. గుజరాత్‌లో సంచలనం స ృష్టించిన విషయం తెలిసిందే.

బీజేపీకి వ్యతిరేకులకు ఆహ్వానం

గుజరాత్ కాంగ్రెస్ చీఫ్ సోలంకి... రాష్ట్రంలోని బీజేపీ వ్యతిరేక శక్తులన్నీ కలిసి కూటమిగా ఏర్పడి ఎన్నికల బరిలో నిలబడదామని చెప్పారు. అందులో భాగంగా రాజ్యసభ ఎన్నికల్లో సహకరించిన జేడీయూ, ఎన్‌సీపీ, ఆప్ పార్టీ నేతలను ఆయన ఆహ్వానించారు.

ఆలోచించాలి..!

కాంగ్రెస్ ఆహ్వానంపై హార్థిక్ పటల్, ఠాకూర్, మేవానిలు భిన్నంగా స్పందించారు. తనకు ఎన్నికల్లో పోటీచేయడంపై ఆసక్తి లేదని హార్థిక్ పటేల్ తెలిపారు. అయితే తన సామాజిక వర్గానికి రిజర్వేషన్లు కల్పించే వరకూ పోరాటం చేస్తానని చెప్పారు. దళిత నేత మేవాని మాత్రం.. తన వర్గీయులతో చర్చించి నిర?యం చెబుతానని తెలిపారు.

## టీఆర్‌టీ నోటిఫికేషన్

పరీక్ష తేదీలను ప్రకటించనున్నట్టు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. స్కూల్ అసిస్టెంట్లు, ఎస్‌జీటీ, భాషా పండితుల పోస్టులకు టెట్ 20శాతం వెయిటేజీ కల్పించనున్నారు. తెలంగాణలో 31 జిల్లాల ప్రాతిపదికన ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు.

చదివిన జిల్లాను బట్టే స్థానికత

రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారమే అభ్యర్థి స్థానికతను నిర్ణయించనున్నారు. అంటే అభ్యర్థి నాలుగో తరగతి నుంచి పది వరకు చదువును పరిగణనలోకి తీసుకుంటారు. ఇందులో నాలుగేళ్లు ఎక్కడ చదివితే ఆ జిల్లా స్థానికత వర్తిస్తుంది. జిల్లాల పునర్విభజన మేరకు ఆ ప్రాంతం ఏ జిల్లా పరిధిలోకి వస్తుందో.. ఆ జిల్లాను అభ్యర్థి స్థానిక జిల్లాగా పరిగణిస్తారు. ఒకవేళ్ల ఏడేళ్లలో ఒక సంవత్సరం ఒక జిల్లాలో మిగిలిన ఆరు సంవత్సరాలు రెండు జిల్లాల్లో సమానంగా చదివితే.. చివరి తరగతులను పరిగణనలోకి తీసుకుంటారు. అంటే 8, 9, 10వ తరగతులు ఎక్కడ చదివితే ఆ జిల్లాన్ని స్థానిక జిల్లాగా తీసుకుంటారని అధికార వర్గాలు స్పష్టంచేసిన విష్యం తెలిసిందే,

## రాహుల్ ట్వీట్ల గుట్టు రట్టు

ఖాతా నుంచి రాహుల్ గాంధీ ట్వీట్లు వస్తూ ఉంటాయన్న సంగతి తెలిసిందే. ఈ ట్వీట్లకు ఇటీవల రీట్వీట్లు పెరిగాయి. దీంతో సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ చురుగ్గా ఉంటున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు సంబరపడుతున్నారు. అయితే, ఈ ట్వీట్లను రీట్వీట్ చేస్తున్న ట్విటర్ ఖాతాలను పరిశీలించినపుడు ఆటోమేటిక్ బాట్స్ సామూహికంగా ఆఫీస్‌ఆఫ్‌ఆర్‌జీ ట్వీట్లను రీట్వీట్ చేస్తున్నాయా? అనే అనుమానాలు వస్తున్నాయి.

ఇటీవల డొనాల్డ్ ట్రంప్ పాకిస్థాన్‌పై చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ రాహుల్ గాంధీ ఇచ్చిన ట్వీట్‌కు క్షణాల్లోనే 20 వేల రీట్వీట్లు వచ్చాయి. ఈ పరిణామాన్ని సూక్ష్మంగా పరిశీలించినపుడు ఈ ఆటోమేటిక్ బాట్స్ రష్యన్, కజక్, ఇండోనేషియాలకు చెందినవనే అనుమానం కలుగుతోంది. ఈ బాట్స్ ఆఫీస్‌ఆఫ్‌ఆర్‌జీ ట్వీట్లను రీట్వీట్ చేస్తున్నట్లు వెల్లడైంది. ఆఫీస్‌ఆఫ్‌ఆర్‌జీకి ఫాలోయర్ల జాబితా కూడా చాలా చిన్నదేనని తేలింది. సుమారు 10 ఖాతాల నుంచి రీట్వీట్లు వెళ్తున్నట్లు తేలింది. మరోవైపు ఈ ఖాతాల టైమ్‌లైన్లను పరిశీలించినపుడు కేవలం రీట్వీట్లు మాత్రమే కనిపిస్తున్నాయి. సొంతంగా ట్వీట్లు ఇచ్చిన దాఖలాలు లేవు.

కాంగ్రెస్ ఇటీవల కేంబ్రిడ్జ్ అనలిటికా అనే డేటా అనలిటిక్స్ సంస్థను రంగంలోకి దించినట్లు సమాచారం. ఓటర్లను డిజిటల్ ప్రచారం ద్వారా మచ్చిక చేసుకునేందుకు ఈ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ తరపున ఈ సంస్థ ఆన్‌లైన్ ప్రచారం చేసింది.

# హైదరాబాద్ ప్రాంతీయ వార్తలు

## వృత్తి శిక్షకులకు దరఖాస్తుల ఆహ్వానం

గోదావరిఖని : సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే వృత్తి శిక్షణ కోర్సుల్లో శిక్షకులుగా పనిచేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పర్సనల్ డీజీఎం హన్మంతరావు వెల్లడించారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతులకు వృత్తి శిక్షణ తరగతులు నిర్వహిస్తు వారిని ఉపాధి అవకాశాలపై ప్రోత్సహిస్తున్నామని, ఈ కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు శిక్షకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. బ్యూటిషీయన్, ఫ్యాషన్‌డిజైనింగ్, ఎలక్ట్రీషియన్, కంప్యూటర్ మల్టీమీడియా కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు అనుభవం, ఏదైన గుర్తింపు పొందిన సంస్థల నుంచి పత్రం ఉన్న వారు తమ ధ్రువీకరణ పత్రాలతో ఆసక్తి ఉన్న వారు ఆర్జీ-1 జీఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంతలో స్వయంగా అందజేయాలని కోరారు. శిక్షకులుగా ఎంపికైన వారికి గౌరవ పారితోషికం చెల్లించే అవకాశం ఉంటుందని వివరించారు.

## మూడు దేవాలయాల్లో ఛైర్మన్ల ప్రమాణ స్వీకారం



భద్రాచలం : దేవాలయాల అభివృద్ధికి తెరాస ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యులు కృషి చేసి ఆలయాలకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ అన్నారు. భద్రాచలంలోని మూడు ఆలయాల్లోని కమిటీ సభ్యులచే ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని అలాగే ఈ ఆలయాలను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చేయూత నిస్తారని అన్నారు. ఛైర్మన్‌లు తమ బాధ్యతలను దృష్టిలో ఉంచుకుని ఆలయాలకు రావలసిన ఆదాయాలను సమకూర్చు కోవాలని అన్నారు. అనంతరం బ్రిడ్జి సెంటరులో అభయాంజనేయ స్వామి ఆలయ ఛైర్మన్ వెకంటనాగేంద్ర దుర్గాప్రసాద్‌తో సహా కమిటీ డైరెక్టర్లచే ప్రమాణ స్వీకారం చేయించారు. తదుపరి ఆర్టీసీ బస్టాండు వద్ద కనకదుర్గ ఆలయ ఛైర్మన్ సీతామహాలక్ష్మితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుసుమ హరినాథ ఆలయ ఛైర్మన్ రవి కుమార్‌చే, ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో తెరాస డివిజన్ ఇంఛార్జి మానె రామక్రిష్ణ, మండల అధ్యక్షులు యశోద నగేశ్, ఉపాధ్యక్షులు పడిసిరి శ్రీనివాస్, నాయకులు చిట్టిబాబు, రమణ, రమాకాంత్, రజనీ కాంత్, ముంతాజ్, కార్యకర్తలు ఆలయాల అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సింగరేణి విద్యార్థులు

యైటింక్లయిన్‌కాలనీ : జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విశేష ప్రతిభకనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కాలనీలోని సెక్టార్-3 సింగరేణి పాఠశాల విద్యార్థులను ఆర్జీ-2 జీఎం విజయబాబు అభినందించారు. అథ్లెటిక్ విభాగంలో ఇటీవల కరీంనగర్‌లో నిర్వహించి జిల్లా స్థాయి పోటీల్లో 800 మీటర్ల పరుగుపందెంలో బి.సాయిసింధు(పదోతరగతి), 600మీటర్ల పరుగుపందెంలో బి.విజయేందర్(పదోతరగతి) అలాగే లాంగ్‌జంప్‌లో సమ్మునాయక్(9వ తరగతి)విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఆదిలాబాద్‌జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఈ విద్యార్థులను జీఎం విజయబాబు తన ఛాంబర్‌లో అభినందించి జ్ఞాపికలు అందజేశారు.

### నవంబరు 18న గీతం స్నాతకోత్సవం

పటాన్‌చెరు : పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామం గీతం విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ కార్యక్రమాన్ని వచ్చే నెల 18వ తేదీన పెద్దఎత్తున నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ అదనపు ఉపకులపతి శివప్రసాద్ తెలిపారు. డిగ్రీలు, డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలు అందజేస్తామని వివరించారు.

### అమర పోలీసుల స్ఫూర్తితో పనిచేస్తాం

సత్తుపల్లి: విధి నిర్వహణలో భాగంగా అమరులైన పోలీసుల స్ఫూర్తితో పనిచేయటం ద్వారా పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకాన్ని కల్పిస్తామని సత్తుపల్లి సీఐ వెంకట నర్సయ్య అన్నారు. శనివారం అమర వీరుల సంస్మరణ సభ స్థానిక పోలీస్ స్టేషన్‌లో జరిగింది. విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహమతులు అందించారు.

### 1 నుంచి రాష్ట్ర స్థాయి క్రీడలు

దమ్మపేట : దమ్మపేట మండలం అంకంపాలెం గిరిజన బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో నవంబరు 1 నుంచి 4 వరకు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు గురుకుల ప్రాంతీయ సమన్వయకర్త బురాన్ తెలిపారు. మండలంలోని అంకంపాలెం కళాశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ క్రీడా పోటీలకు రాష్ట్రంలోని గురుకుల బాలికల కళాశాలల నుంచి 1500 మంది పాల్గొంటారని వివరించారు. నాలుగు రోజులు నిర్వహించే ఈ పోటీలకు ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు వివరించారు. విద్యార్థినులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలనే లక్ష్యంతో గురుకుల కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారని వివరించారు.

విద్యార్థినుల్లో అంతర్లీనంగా ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు సమ్మర్ సమురాయ్ పేరుతో ఏటా వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన గురుకుల విద్యార్థినులే అన్ని రంగాల్లోను ముందంజలో ఉంటున్నారన్నారు. ఇటీవల జోనల్ స్థాయి క్రీడా పోటీల్లోను అంకంపాలెం కళాశాల విద్యార్థినులే అగ్రభాగంలో నిలిచారని గుర్తుచేశారు. అనంతరం క్రీడాస్థలి ఏర్పాట్లను పరిశీలించారు.

సర్పంచి గురుమూర్తి, రైతు సమితి కోఆర్డినేటర్ పైడి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్‌రెడ్డి, దేవదాసు, క్రీడల కోఆర్డినేటర్ భద్రయ్య, వ్యాయామ ఉపాధ్యాయురాలు విజయ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదరంగ పోటీలు



హవేలిఘణపూర్: హవేలిఘణపూం మండలం సర్దనలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉమ్మడి మెదక్ జిల్లాలోని అండం-14, 17 విభాగాలలో బాలబాలికలకు చదరంగ పోటీలు నిర్వహించారు. మెదక్ జిల్లా పీఈటీ సంఘం అధ్యక్షులు ఎన్.నాగరాజు, ప్రధానకార్యదర్శి శ్రీనివాసారావు, సర్దన స్పోర్ట్స్ అయా రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు రామచంద్రరావు పోటీలను ప్రారంబించారు. వివిధ పాఠశాలలకు చెందిన 70 మంది పాల్గొని తలపడ్డారు. అండం-14 విభాగంలో పాపన్నపేట మండలం అబ్లాపూం పాఠశాలకు చెందిన పూజిత, అన్నపూర్ణ, ఉమారాణి, సర్దన జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన మనిషా, టేక్మాల్‌కు చెందిన శ్రీవాణి, జోగిపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన మాళవికలు ఎంపికయ్యారు. అండం -17 బాలికల విభాగంలో జగదేవపూం తెలంగాణ రాష్ట్ర నమూనా పాఠశాలకు చెందిన అకాంక్ష, ప్రవళిక, మెదక్ గురుకులానికి చెందిన మమత, సర్దన ఉన్నత పాఠశాలకు చెందిన స్రవంతి, జోగిపేటకు చెందిన జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన భువనేశ్వరిలు ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, పీఈటీలు శ్రీధంరెడ్డి, రమేష్‌గౌా, సుధాకర్, గోపాల్, రాజేందం, మధు, దేవేందంరెడ్డి, ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎంసీహెచ్‌లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

సిద్దిపేట : సిద్దిపేట ఎంసీహెచ్‌లో కొందరు సిబ్బంది అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని దుబ్బాక మండలం ఆరేపల్లికి చెందిన తెరాస నేత, మండల రైతు సమన్వయ సమితి సభ్యుడు శెట్టి భూపతి డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. జిల్లా వైద్యవిధాన పరిషత్ సమన్వయకర్త నర్సింహంకు ప్రతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంసీహెచ్‌లో పేమెంట్స్ రూంలకు వచ్చే ఆదాయం ఆసుపత్రి ఖాతాలో జమ చేయకుండా ఓ ఉద్యోగి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కొంతమంది స్టాఫ్ నర్సులు సిజేరియన్ సమయంలో రూ.1000, 1500 వసూలు చేస్తున్నారని తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో ఫార్మసీ విభాగంలో ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల రోగులకు పూర్తి స్థాయిలో మందులు సరఫరా కావడం లేదన్నారు.

## అక్షరాస్యతతోనే వెనుకబాటుతనం దూరం

– మంత్రి జోగు రామన్న



ఎదులాపురం : గత ఏ ప్రభుత్వాలు కూడా చేపట్టని విధంగా అక్షరాస్యతతోనే సమాజంలో వెనుకబాటుతనం దూరం చేయవచ్చని భావించి రాష్ట్ర ప్రభుత్వం మైనా రిటీలు, వెనుకబడిన తరగతులు, ఎస్సీలకు స్టడీ సర్కిళ్లు ఏర్పాటుతో పాటు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తోందని మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. మైనారిటీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మైనారిటీ విద్యార్థుల కోసం అటవీ శాఖ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు స్థానికంగా నెల రోజుల శిక్షణ కార్యక్రమం పూర్తి చేసింది. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు మైనారిటీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారు సరఫరా చేసిన స్టడీ మెటీరియల్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆ పుస్తకాలను ఆవిష్కరించడంతో పాటు వారికి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మైనారిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ కేసీఆర్ నెరవేరుస్తున్నారని, ఇందులో భాగంగానే ఎన్ని అవాంతరాలెదురైనా ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లను కల్పించి తీరుతామన్నారు.

భాజపా లాంటి కొన్ని పార్టీలు వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మతకలహాలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాయన్నారు. వారి ప్రయత్నాలను అడ్డుకోవాలే తప్ప దుష్ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని సూచించారు. ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల కల్పన ప్రారంభం అయిందని, ఇప్పటికే కొన్ని శాఖల్లో భర్తీ చేసినట్లు, రానున్న రెండు, మూడేళ్లలో 1.08 లక్షల ఉద్యోగాల కోసం ప్రకటనలు జారీ చేసి భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. స్థానిక డిగ్రీ కళాశాలలో ఉర్దూ విభాగం ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెరాస నేత యూనుస్ అక్బానీ మాట్లాడుతూ అటవీ ఉద్యోగాల కోసం ఏ ఒక్కరు కూడా మధ్యవర్తులను నమ్మవద్దని, ఎవరికి డబ్బులు ఇవ్వకూడదని, ఈ ఉద్యోగాలన్నీ ప్రతిభ ఆధారంగానే వస్తాయని సూచించారు. కార్యక్రమంలో పురఅధ్యక్షురాలు రంగినేని మనీష, మైనారిటీ స్టడీ సర్కిల్ రాష్ట్ర సమన్వయకర్త ఖాజామియ్యా, జిల్లా సమన్వయకర్త ఆబిద్‌అలీ, మావల సర్పంచి ఉష్కం రఘుపతి, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు మనోహర్, తెరాస నాయకులు బండారు సతీష్, అశోక్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే రోడ్డు విస్తరణ



వెల్దుర్తి: తెరాస ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి అధికం ప్రాధాన్యం ఇస్తున్నారని, ఇందులో భాగంగానే ప్రజల సహకారంతో గ్రామీణ దారులను పటిష్టం చేస్తున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పేర్కొన్నారు. వెల్దుర్తి, మెల్లూరు గ్రామాల్లో రోడ్డు విస్తరణలో ఇళ్లను కోల్పోతున్న బాధితులతో మాట్లాడారు. నర్సాపూర్ నుంచి కుకునూర్, వెల్దుర్తి మీదుగా తూప్రాన్‌కు ఉన్న ఆర్అండ్‌బీ రోడ్డును రెండు వరుసలుగా విస్తరిస్తున్న క్రమంలో వెల్దుర్తి, మెల్లూరు గ్రామాల్లో ఇళ్లు తొలగించాల్సి వస్తోందని తెలిపారు. మెల్లూరులో 15 గుంటల స్థలాన్ని రెండు పడక గదుల ఇళ్లు నిర్మించేందుకు ముందుకొచ్చిన అశోక్‌రెడ్డిని అభినందించి ఆయనకు ఒక ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. వెల్దుర్తిలో రహదారి విస్తరణకు అడ్డుగా వస్తున్న ముస్లిం సోదరులు ముందుకొచ్చి మసీదు ప్రహరీని తొలగించారని చెప్పారు. మసీదుకు ఇనుప గ్రిల్స్‌తో ప్రహరీ ఏర్పాటుచేయిస్తామని భరోసా ఇచ్చారు. అలాగే హనుమాన్ ఆలయం ముందు ఉన్న గద్దెను సైతం తొలగిస్తామని, ధ్వజస్తంభాన్ని తొలగించి మళ్లీ ప్రతిష్ఠిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పలు ఇళ్లను పరిశీలించి బాధితులతో మాట్లాడారు. వెల్దుర్తి కుడి చెరువు కట్టను మినీ ట్యాంకుబండ్‌గా అబివృద్ధి చేస్తామని, అవసరమైతే మరో రూ.కోటి మంజూరు చేయడానికి సిద్ధమని ప్రకటించారు. వేంటనే ఇళ్లు కోల్పోతున్న బాధితులను గుర్తించి వారికి మంజూరు పత్రాలు ఇవ్వాలని తహసీల్దారు రాజేశ్వర్‌రావును ఆదేశించారు. ఇళ్ల నిర్మాణం జరిగే స్థలంలో అడ్డుగా ఉన్న విద్యుత్తు తీగలను వెంటనే తొలగించాలని విద్యుత్తు శాఖ తూప్రాన్ డీఈ వీరారెడ్డికి సూచించారు. తూప్రాన్ ఆర్డీవో మధు, ఆర్అండ్‌బీ డిప్యూటీ ఈఈ ప్రదీప్‌రెడ్డి, తహసీల్దారు రాజేశ్వర్‌రావు, గ్రంథాలయ సంస్థ జిల్లా ఛైర్మన్ చంద్రాగౌడ్, వెల్దుర్తి ఎంపీపీ సునీతారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మి, సర్పంచిల ఫోరం మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ అనంతరెడ్డి, శివ్వంపేట ఎంపీపీ హరికృష్ణ, శంకర్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నైతిక అభివృద్ధే దేశ అభివృద్ధి: బీవీ రాఘవులు



పాల్వంచగ్రామీణం : పౌరుని నైతిక అభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి అని, అంబేడ్కర్ ఉత్సవాలకే పరిమితమైన నేటి పాలకులు ఆయన కలలుగన్న సమాజ నిర్మాణంలో శ్రద్ధ చూపట్లేదని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు వ్యాఖ్యానించారు. పాల్వంచ మండలం దంతెలబోర ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా వచ్చారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే కుల వివక్షను నిర్మూలించాలన్నారు. పలు వృత్తులు చేసుకుంటూ కష్టపడుతున్న వాళ్లను గుర్తించి గౌరవించాలని సూచించారు. ఆర్థికంగా అన్ని రంగాల్లో ఎదిగిన చైనా, అమెరికా, జపాన్ దేశాల్లో శ్రమను గౌరవిస్తారన్నారు. కుల రహిత, సామాజిక, ఆర్థిక సమానత్వంకై ఉద్యమించిన అంబేడ్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. రిజర్వేషన్లతో రాజకీయంగా గెలిచిన నాయకులు అగ్రకులస్థుల ఓట్ల కోసం దళితులకు అన్యాయం జరుగుతున్న పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లతో ఉద్యోగాల్లో ఎంతో కొంత బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే సంస్థల్ని ప్రైవేటుపరం చేయడానికి ప్రభుత్వాలు పూనుకుంటే సహించే పరిస్థితి లేదని హెచ్చరించారు. రాజ్యాంగంలో రిజర్వేషన్లు ఉన్నా ప్రైవేటుపరం చేస్తే రిజర్వేషన్లు వర్తించవని బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుందన్నారు. నవభారత్‌లో అగ్రకులస్థులకే 90శాతం ఉద్యోగాలిచ్చారని, రిజర్వేషన్లు ఉంటే ఆ పరిస్థితి ఉండేదికాదన్నారు. రాజ్యాంగంలో రిజర్వేషన్లు ఏనుగు మింగిన ఎలకపండు వలే ఉండబోతుందన్నారు. రిజర్వేషన్లు కాపాడుకోవాలంటే ప్రైవేటులో సాధించేలా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కేంద్రంలో తీసేస్తే రాష్ట్రాల్లో ఎత్తేయడానికి ప్రభుత్వాలు చూస్తున్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కుల వ్యవస్థను పోషిస్తున్నారని ఉత్తరప్రదేశ్‌లో రాణాప్రతాప్ జయంతి ఘటనను ఉదహరించారు. గుజరాత్‌లో దళితులు చనిపోయిన ఆవు తోలు తీస్తే చితకబాదుతున్నారన్నారు. మోదీ ప్రభుత్వం దళితుల్ని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. దేశంలో సామాజిక న్యాయం కోసం సీపీఎం ప్రయత్నిస్తుందన్నారు. తమిళనాడులో దళితపేట, అగ్రకులస్థుల పేటకు కట్టిన గోడను సీపీఎం ఆధ్వర్యంలో కూల్చే కార్యక్రమంలో చేస్తున్నామన్నారు. కేరళలో దేవాలయాల్లో దళితులకు పూజారులుగా నియమించడానికి విశేష కృషి చేసిందన్నారు. తిరుపతిలో దేవుడు దగ్గరికి దళితులు వెళ్తే శిలవుతారని కొందరు బూటకపు సృష్టించారని అలిపిరిలో ఓ శిల నిర్మించి ఆ ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో అందరం కలిసి వెళ్దాం ఎట్లా శిల అవుతారో చూద్దామని ఛాలెంజ్ చేశారు. తెలంగాణలో తెరాస, ఆంధ్రలో తెదేపా, కేంద్రంలో మోదీ ప్రభుత్వం దళితులపై ఆధిపత్యం కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఎవ్వరు దళితుల్ని తక్కువ చేసినా ఆందోళనలు చేయాలని సూచించారు.

సీపీఎం జిల్లా కార్యదర్శి కాసాని అయిలయ్య, టీమాస్ ఫోరం జిల్లా కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు, విగ్రహ దాత జలసూత్రం శివరాంప్రసాద్, ఐద్వా జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మేరుగు ముత్తయ్య, సీపీఎం మండల కార్యదర్శి కొండబోయిన వెంకటేశ్వర్లు, రవిచంద్ర, వర్సా భవాని, కాక సీతామహాలక్ష్మి, కాటూరి సంజీవరావు, సీఐటీయూ నాయకులు దొడ్డా రవి, గూడెపుడి రాజు, సత్య తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పూజలు ప్రారంభం



భద్రాచలం : అత్యంత పవిత్రమైన కార్తీకమాసం ప్రవేశించడంతో భక్తుల మది ఆధ్యాత్మికతతో నిండిపోయింది. ఈ మాసంలోని తొలి రోజు సందర్భంగా ఆలయాల వద్ద మహిళలు దీపాలు వెలిగించారు. గోదావరి తీరంలో గౌరీ పూజలు చేసి తులసి మొక్కకు పసుపు కుంకుమ సమర్పించి అమ్మవారి నామాలను పఠిస్తూ పుణ్య స్నానాలను ఆచరించారు. భక్తిశ్రద్ధలతో ప్రమిదలలో దీపాలను ఉంచి నూనెను నింపి వెలిగించిన తర్వాత గోదావరిలో వదిలి ప్రణమిల్లారు. మూడు మునకలేసి చల్లంగ చూడాలని వేడుకున్నారు. పురోహితులు సంకల్ప మంత్రోచ్చారణలు చేసి సకల జనులు సుఖ శాంతులతో వర్ధిల్లాలని ఆశీర్వ దించారు. అక్కడి నుంచి బయల్దేరి కరకట్టకు కింది వైపు స్నానఘట్టాల వద్ద ఉన్న ఆంజనేయ స్వామి, సుబ్రహ్మణ్య స్వామిని దర్శించి ఆలయ ప్రదక్షిణ చేశారు. దీపాలను వెలిగించి హారతులను అందించారు. గోదావరిలో పుణ్యస్నానం చేసి దీపాలను వదలడం వల్ల భక్తులకు శుభాలు సిద్ధిస్తాయని కార్తీక స్నానమాచరించిన ప్రధానార్చకులు జగన్నాథాచార్యులు తెలిపారు.

ఈ తరుణంలో భక్తులు విశేష సంఖ్యలో వస్తారని తెలిసినప్పటికీ గ్రామ పంచాయతీగానీ దేవస్థానంగానీ తగు ఏర్పాట్లు చేయకపోవడంతో మహిళా భక్తులు దుస్తులు మార్చుకునేందుకు అవస్థలు పడ్డారు.

# విజయభాను

## సంపాదకీయం

### అత్యంత సంక్లిష్టంగా అంతర్జాతీయ స్థితి

అమెరికా విదేశాంగ మంత్రి రెక్స్ టిలర్‌సన్ ఇటీవల భారత్‌తో సంబంధ బాంధవ్యాలపై వ్యూహాత్మక, అంతర్జాతీయ అధ్యయనాల కేంద్రం మేధోబృందాన్ని ఉద్దేశించి చేసిన ప్రసంగం అత్యంత కీలకమైనది. ఈ ప్రసంగం భవిష్యత్తులో అమెరికా ఆసియా విధానానికి, ఇండో పసిఫిక్ ప్రాంతంలో అనుసరించే వ్యూహానికి దిక్సూచి వంటిది. అఫ్ఘానిస్థాన్ సంక్షోభం మొదలుకొని వన్‌బెల్ట్ వన్ రోడ్ వంటి అనేక అంశాలపై అమెరికా విధానానికి ప్రాతిపదికను ఇస్తున్నది. రాబోయే రోజుల్లో అమెరికా పశ్చిమ తీరం మొదలుకొని హిందు మహా సముద్ర జలాల వరకు చైనా విసిరే సవాలుకు దీటుగా భారత్‌ను ఉపయోగించుకుంటామని అమెరికా విదేశాంగ మం త్రి నిర్ద్వంద్వంగా తన ప్రసంగం ద్వారా స్పష్టం చేశారు. టిలర్‌సన్ వెల్లడించిన విధానం కొత్తదేమీ కాదు. ట్రంప్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కూడా అనేక సందర్భాలలో స్పష్టంగా వివరించినదే. ట్రంప్ స్వయంగా గత ఆగస్ట్‌లో దక్షిణాసియా విధానాన్ని వెల్లడించారు. అయితే టిలర్‌సన్ ఈ ప్రసంగం చేసిన సందర్భం, చెప్పిన తీరు గమనార్హమైనది. టిలర్‌సన్ చైనా వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా తప్పు పట్టారు. భారత్‌తో వందేండ్ల దోస్తీకి బాట వేసుకుంటున్నామని తెలిపారు. చైనాకు వ్యతిరేకంగా భారత్‌ను ఉపయోగించుకుంటామని నిష్కర్షగా చెప్పారు. టిలర్‌సన్ ప్రసంగం తరువాత అమెరికా విదేశాంగ శాఖ అధికారి మరింత వివరణ ఇస్తూ, ఈ ప్రసంగాన్ని ప్రపంచమంతా వింటుందని కూడా అన్నారు. భారత్‌తో తాము నెలకొల్పకోబో యే అనుబంధాన్ని అమెరికా ఘంటాపథంగా చెప్పదలచుకున్నది. చైనా వంటి కొన్ని దేశాలకు ఇది హెచ్చరిక, మిత్రదేశాలకు సూచన. చైనాను తాము ఎందుకు వ్యతిరేకిస్తున్నదీ, ఎందుకు భారత్‌ను అక్కున చేర్చుకుంటున్నదీ టిలర్‌సన్ సందేహాతీతంగా స్పష్టం చేశారు. దశాబ్దాల పాటు తాము చైనాకు మద్దతు ఇచ్చామ ని, భారత్‌కు తోడ్పడ్డామనీ, కానీ రెండు దేశాలూ వేర్వేరు విధాలుగా ఎదిగాయని ఆయన వివరించారు. భారత్ వంటి దేశాలు నియమబద్ధ విధానాలను పాటిస్తూ ఉంటూ, చైనా మాత్రం అంతర్జాతీయ నియమబద్ధ వ్యవస్థకు భంగకరంగా వ్యవహరిస్తున్నదని టిలర్‌సన్ ఆరోపించా రు. చైనా తన పెట్టుబడులతో ఇతర దేశాల సార్వభౌమత్వానికి ముప్పు తెస్తున్నదనీ, దానికి తిప్పికొట్టాలని అమెరికా భావిస్తున్నది. ఇందుకోసం రెండు నెలల కిందటే ఆసియాలోని కొన్ని దేశాలతో సంప్రదింపులు జరిపింది. దీనికి కొనసాగంపుగానే టిలర్‌సన్ ప్రసంగం ఉన్నది. జపాన్, ఆస్ట్రేలియా, భారత్‌తో కలిసి నాలుగుదేశాల కూటమిని ఏర్పాటు చేయాలని అమెరికా భావిస్తున్నది. భారత్‌తో సం బంధాలను నాటకీయంగా గాఢతరం చేసుకుంటామని, ఇందులో సైనిక రంగం కూడా ఉందని టిలర్‌సన్ అంటున్నారు. నమ్మకమైన మిత్ర దేశాలకు మాత్రమే అందజేసే అత్యాధునిక పరిజ్ఞానంతో చేసిన ఆయుధ సామాగ్రిని భారత్‌కు సరఫరా చేస్తామని ఆయన ఆయన తమ ప్రసంగంలో వివరించా రు. ఇవాళ అంతర్జాతీయ పరిస్థితి అత్యంత అనిశ్చితంగా ఉందనే విషయం గుర్తు చేస్తూ, ఈ పరిస్థితులలో భారత్‌కు ఒక నమ్మదగిన భాగస్వామి కావాలె. అటువంటి భాగస్వామ్య దేశమే అమెరి కా అని టిలర్‌సన్ సూచించారు.

రెండు దేశాలకు ఒకే విలువలు ఉన్నాయి, ప్రపంచ సుస్థిరత, శాంతి సౌభాగ్యాల విషయంలో రెండు దేశాల దృక్పథాలు ఒక్కటే అని ఆయన వివరించారు. రెండు దేశాల మైత్రి అమెరికాకే కాదు, భారత్‌కూ అవసరమే అని టిలర్‌సన్ వివరించారు. ఆర్థి క, సాంస్కృతిక, దౌత్య, భద్రతాపరమైన రంగాలలో రెండు దేశాలు ఉమ్మడిగా వ్యవహరించాలని అమెరికా భారత్‌కు సూచిస్తున్నది. టిలర్‌సన్ తన విదేశాంగ పర్యటనలలో భాగంగా వచ్చేవారం పాకిస్థాన్ మీదుగా భారత్ సందర్శిస్తున్నారు. టిలర్‌సన్ పర్యటన సందర్భంగా చర్చానీయాంశాల కోసం భారత్‌లో యంత్రాంగం సమాయత్తం కావలసి ఉన్నది. టిలర్‌సన్ ప్రసంగం ద్వారా అమెరికా భారత్‌తో మైత్రి విషయమై కావాలనే చాటింపు వేసి చెప్పింది. అయితే భారత్ వైఖరి ఏ విధంగా ఉండాలనేది మన దేశ వ్యూహకర్తలు చర్చించుకోవలసి ఉన్నది. భారత్ ఒకప్పుడు సోవియెట్ యూనియన్‌తో ఎట్లా చెలిమి చేసిందో, ఇప్పుడు అమెరికాకు అంత దగ్గరగా మారిందనేది స్పష్టం. అయితే టిలర్‌సన్ చెప్పినట్టు అంతర్జాతీయ పరిస్థితి అత్యంత సంక్లిష్టంగా ఉన్నది. మారిన పరిస్థితికి అనుగుణంగా మన దేశం దౌత్యనీతిని అలవరుచుకోవాలె. ఒకప్పటి మాదిరిగా ప్రచ్ఛన్న యుద్ధం లేదు, అలీన విధానం అనే కవచం లేదు. ఆనాడు సోవియెట్ యూనియన్ మద్దతు ఇచ్చినంత బలంగా ఇప్పుడు అమెరికా కానీ, మరే దేశమూ మనకు పూర్తి అండగా ఉండదు. ఇటీవల ఒకవైపు సౌదీ అరేబియాను ఎగేసిన అమెరికా అనతికాలంలోనే ఖతార్‌కు ఆయుధాలను అమ్ముకున్నది.

## ఐఎస్‌పై పోరాడుతున్న ధీర వనితలు..







డమస్కస్ : సిరియాలో నాలుగేళ్లపాటు తిష్టవేసి అనాగరికంగా, ఆటవికంగా పాలన సాగించిన ఐఎస్ఐఎస్ టెర్రరిస్టులను ఓడించినట్లు సైనిక వర్గాలు ఇటీవల ప్రకటించగానే టెర్రరిస్టులకు వ్యతిరేకంగా విరోచితంగా పోరాడిన కుర్దిష్ మహిళా యోధులు వీధి వీధి తిరుగుతూ ఆనందోత్సవాలను చాటుకు న్నారు. టెర్రరిస్టుల ఆధీనంలో ఉన్న రక్కాను తిరిగి స్వాధీనం చేసుకోవడంలో వీరు కీలక పాత్ర పోషించారు. టెర్రరిస్టులు మహిళలను బానిసలుకన్నా అధ్వాన్నంగా చూడడమేకాకుండా వారిని, ముఖ్యంగా యాజిదీ మైనారిటీ మహిళలను సెక్స్ బానిసలుగా చేసుకోవడాన్ని జీర్ణించుకోలేని కుర్దిష్ మహిళలు ఈ పోరాటంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. వారిలో 30 మంది మహిళా యోధులు అమరులయ్యారు. తాము ఏ దేశంలో టెర్రరిజం ఏ మూలన ఉన్నా దానికి వ్యతిరేకంగా పోరాడుతామని ఈ సందర్భంగా మహిళాయోధులు శపథం చేశారు.

ఈ సందర్భంగా మహిళలను తమ ఆలోచనలను మీడియాతో పంచుకున్నారు. వారిలో శాందా అఫ్రీన్ మాట్లాడుతూ నాయకుడు అబ్దుల్లా ఒకాలన్ మహిళల స్వేచ్ఛపై దష్టి పెట్టారు. అందుకనే మేము కూడా మహిళల స్వేచ్ఛ కోసం, మానసికంగా ప్రజల విముక్తి కోసం పోరాటం జరిపాం. మా పోరాటం ఒక్క ఐఎస్ఐఎస్‌కు వ్యతిరేకంగానే కాదు. అన్ని రకాల దుష్ట శక్తులపై మా పోరాటం కొనసాగుతుంది. ఒక్కోసారి మహిళల నుంచి కూడా చెడు ఎదురుకావచ్చు. అలాంటి ఆస్కారం లేకుండా వారు విద్యావంతులు కావాలి. మంచి సిద్ధాంతాన్ని అలవర్చుకోవాలి అని చెప్పారు.

అబ్దుల్లా ఒకాలన్ కుర్దిస్థాన్ వర్కర్స్ పార్టీ వ్యవస్థాపకుడు. ప్రస్తుతం జైల్లో ఉన్నారు. ఆయన పార్టీని కూడా టర్కీ, అమెరికా, యూరోపియన్ యూనియన్ కూడా టెర్రరిస్టు పార్టీగా గుర్తిస్తోంది. అయితే ఆయన్ని ఆదర్శంగా తీసుకున్న కుర్దిష్ మహిళా యోధులు మాత్రం ఒకాలన్ చిత్రంగల జెండాను ఎగరేస్తూ వారం క్రితం వీధుల్లో తిరిగారు. ఐఎస్ఐఎస్‌కు వ్యతిరేకంగా మూడేళ్ల క్రితం యుద్ధం ప్రారంభమైనప్పుడు అవ్రిమ్ డిఫ్రామ్ 17 ఏళ్ల అమ్మాయి. తమ పోరాటంలో ఎంతో మంది మరణించారని, ప్రతి మరణం కూడా తమను మరింత కతనిశ్చయంతో పోరాడేలా చేసిందని ఆమె చెప్పారు. అణచివేత నుంచి ప్రజలను విముక్తం చేసే వరకు, తమ నాయకుడు ఒకాలన్‌ను విడుదల చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆమె చెప్పారు.

24 ఏళ్ల వులత్ రోమిన్ గత ఏడాదిన్నరగా ఐఎస్ఐఎస్ టెర్రరిస్టులను వ్యతిరేకంగా పోరాటం జరుపుతున్నారు. ఆమె రక్కా, తబ్కా, హల్‌హోల్‌లో పోరాటం జరిపారు. కుర్దిష్ ప్రజల స్వేచ్ఛ కోసం, ముఖ్యంగా మహిళల స్వేచ్ఛ కోసం నేను పోరాటం జరుపుతున్నాను. ప్రజలకు జరిగే ప్రతి అన్యాయంపైనా పోరాటం చేస్తాను అని ఆమె చెప్పారు.

ఇక సోజ్దార్ డెరిక్ ఆరేళ్లుగా ఐఎస్ఐఎస్ టెర్రిరిస్టులను వ్యతిరేకండా పోరాటం చేస్తున్నారు. మా మహిళలను, మా మాతభూమిపై కొనసాగిస్తున్న అణచివేతకు వ్యతిరేకంగా నేను పోరాడుతున్నాను. మహిళలను సెక్స్ బానిసలుగా, ఉప మానువులుగా చూస్తున్న టెర్రరిస్టులకు వ్యతిరేకంగా పోరాడుతున్నాను అని ఆమె వ్యాఖ్యానించారు.

## ఈసీపై నమ్మకం పోతోంది!?



న్యూఢిల్లీ : హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం.. గుజరాత్‌కు కూడా షెడ్యూల్ ప్రకటించాలని జేడీయూ బహిష్కృత నేత రాజ్యసభ ఎంపీ శరద్‌యాదవ్ పేర్కొన్నారు.

గుజరాత్ ఎన్నికల తేదీను ప్రకటించక పోవడం అనేది ఎన్నికల సంఘంపై అనుమానాలు రేకెత్తించేలా ఉందని ఆయన అన్నారు.

అవినీతి విషయంలో బీజేపీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని.. ఇంకు అమిత్ షా తనకుడు జై షా వ్యవహారం నిదర్శనమని ఆయన చెప్పారు. దేశ ప్రజలకు ఎన్నికల సంఘంపై నమ్మకం, విశ్వాసం ఉన్నాయని.. అవి సడలకముందే గుజరాత్ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

## చంద్రునిపై భారీ గుహ..!

టోక్యో : చంద్రునిపై భారీ గుహను జపాన్ అంతరిక్ష పరిశోధకులు కనుగొన్నారు. రాబోయే కాలంలో చంద్రునిపై ఆవాసం ఏర్పరుచుకోవాలని చేస్తున్న మానవ ప్రయత్నాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని వారు చెబుతున్నారు. చంద్రునిపై ప్రమాదకరమైన రేడియేషన్, ఉష్ణోగ్రతల మార్పుల నుంచి ఈ గుహ వ్యోమగాములను రక్షిస్తుందని.. వారికి ఆవాసంగా మారే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

జపాన్ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఈ విషయాన్ని వెల్లడించింది. జపాన్‌కు చెందిన సెలెన్ లూనార్ ఆర్బిటర్ నుంచి సేకరించిన డేటా ఆధారంగా చంద్రునిపై భారీ గుహ ఒకటి ఉన్నట్లు గుర్తించారు.

ఇది 50 కిలోమీటరర్ల పొడవు.. 100 మీటర్ల వెడల్పు ఉన్నట్లు అంచనా వేశారు.

చంద్రునిపై అగ్నిపర్వత విస్పోటనం ద్వారా వచ్చిన లావాతో ట్యూబ్ మాదిరిగా ఇది ఇది ఏర్పడినట్లు భావిస్తున్నారు. ఇది 3.5 బిలియన్ ఏళ్ల క్రితమే ఏర్పడి ఉంటుందన్నారు. వీటికి సంబంధించిన పరిశోధనలు యూఎస్ సైన్స్ మ్యాగ్‌జైన్ జియోఫిజికల్ రీసెర్చ్ లెటర్స్‌లో ప్రచురితమయ్యాయి.

## సమయం

### దుష్టులకు దూరంగా వుండవలెను

దుష్టులతో స్నేహం చేస్తే మనకూ అదే విధమైన పేరు వస్తుంది. మీరు మంచివారయినా మీ సావాసగాళ్ళు చెడ్డవారైతే మిమ్మల్ని కూడా చెడ్డవారిగానే ఈ లోకం పరిగణిస్తుంది. తాడిచెట్టు క్రింద కూర్చుని పాలు త్రాగినా కల్లు తాగుతున్నాడనే అంటారు. అంటే దుష్టుల ఛాయకు అంత చెడ్డపేరు వుందన్నమాట. చెడ్డవారితో స్నేహం మొదలు బాగానే వుంటుంది. కానీ చివరకు వ్యసనాలను, అనేకమైన ఇతర దుర్గణాలనూ నేర్పిస్తుంది. కాబట్టి చెడ్డవారికి దూరంగా వుండటం మంచిది. ఈ విషయాన్ని ఓ వేమన పద్యం ద్వారా విందాం.

'కానివానితోడు గలసి మెలుగుచున్న
గానివానివలెనె కాంతురవని
తాడిక్రిందుబాలు త్రాగిన చందమౌ
విశ్వదాభిరామ వినురవేమ'

... రచయిత
వడ్లమాని అన్నపూర్ణ

## పంచాంగం

మాసం : కార్తీక శుద్ధ పాడ్యమి; తిథి :తదియ రా.2.46; విశాఖ ఉ.11.40; సా.వ.4.02ల 5.47

**ఆదివారం 22-10-2017**

**మేషం** : అకాల భోజనం, శారీరక శ్రమ వంటి ఇబ్బందులెదుర్కొంటారు. మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథకాలు రూపొందిస్తారు. వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేస్తారు.బంధువులను కలుసు కుంటారు. స్త్రీలకు షాపింగ్‌లోనూ, వాహనం నడుపుతున్న పుడు ఏకాగ్రత ముఖ్యం. రావలసిన ధనం వసూలు విషయంలో శ్రమాధి క్యత, ప్రయాస లెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి.

**వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి.

**మిథునం** : స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు.

**కర్కాటకం** :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసు కుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి. ఉద్యోగస్తులకు రావలసిన క్లయింలు, అలవెన్సులు ఆలస్యంగా అందుతాయి.

**సింహం** : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. నిరుద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసుకోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది.

**కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తలపెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు.

**తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. సభలు, సమా వేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు.


**ధనుస్సు** : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శు భదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం.

**మకరం** : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు.

**కుంభం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగస్తులకు హోదాతో పాటు బరువు బాధ్యతలు పెరుగుతాయి. ఉపాధ్యాయు లకు పనిభారం అధికమవుతుంది.

**మీనం** : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టుబడులకు అనుకూలం. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది.ఒక వేడుకను ఘనంగా నిర్వహించటానికి యత్నాలు మొదలెడతారు. కొంత మంది మీ పలుకుబడి ద్వారా లబ్ధి పొందుతారు.

## షిర్డీ 'సాయిబాబా' జీవిత చరిత్ర



పట్టి ఓడిపోయిన తరువాత బాబాలో చాలా మార్పు వచ్చింది. సూఫీ ఫకీరులలాగా మోకాళ్ళ వరకు ఉండే 'కఫనీ', తలకు టోపీలాగా చుట్టిన గుడ్డ ధరించడం మొదలుపెట్టారు. ఇలా ముస్లిం ఫకీరులా ఉండే బాబాకు స్థానిక హిందువులనుండి కొద్దిపాటి ప్రతిఘటన కూడా ఎదురయ్యింది. 1918లో తన మరణం వరకు సాయిబాబా షిరిడీలోనే ఉన్నారు. ఒక పాత మసీదును తన నివాసం చేసుకొన్నారు. యాచన అతని వృత్తి. మసీదులో ధునిని వెలిగించారు. అందులోనుండి విభూతిని తీసి తన దర్శనానికి వచ్చేవారికి పంచేవారు. అది తమకు రక్షణ ఇస్తుందని భక్తులు నమ్మేవారు. వచ్చిన వారికి ఉపదేశాలు, ధర్మ బోధలు చేసేవారు. చాలా మహత్తులు చూపించేవారని భక్తులు చెబుతారు. స్వయంగా వండి ప్రసాదాన్ని పంచేవారు. ఉత్సవాలలో పాల్గొనేవారు. ఒకోమారు విపరీతంగా కోపం చూపేవారు.

1910 తరువాత సాయిబాబా పేరు దేశమంతటా తెలిసింది. గొప్ప మహత్తులు చూపే సాదువనీ, లేదా అవతారమని విశ్వసించే భక్తులు పెక్కురు బాబా దర్శనానికి రాసాగారు.16 అక్టోబరు 15, 1918 మధ్యాహ్నం 2.30కి బాబా తన భక్తుని వడిలో మహా సమాధి చెందారు. ఆయన దేహం బూటెవాడలో ఖననం చేయబడింది. అక్కడే 'సమాధి మందిరం' నిర్మించబడింది.

**ముఖ్యమైన శిష్యులు**

సాయిబాబా తన మార్గానికి, ఉపదేశాలకు చెందిన సంస్థాగత ఏర్పాట్లు ఏవీ చెయ్యలేదు. ప్రత్యేకించి తన శిష్యులు అని చెప్పుకొనే వ్యవస్థ కూడా ఏమీ లేదు. ఆయన అందరికీ చెందినవారు. సకోరీకి చెందిన ఉపాసనీ మహారాజ్, అహమ్మద్ నగర్‌కు చెందిన మెహర్ బాబా వంటి సాయిబాబా భక్తులు ప్రసిద్ధులయ్యారు.

శ్రీ సాయిబాబా జీవిత సమయంలో కొందరు భక్తులు ఆయనను సదా అంటిపెట్టుకొని ఉన్నారు **వారిలో ముఖ్యులు:** మహాల్సాపతి, హేమాండ్ పంతు, శ్యామా ,తాత్యా.

**బోధనలు**


మసీదు గోడకానుకొని ఉన్న సాయిబాబా, భక్తులతోడుగా తన దైనిక వ్యవహారాలలోను, బోధనలలోను సాయిబాబా హిందూమతానికి చెందిన సంప్రదాయాలనూ, ఇస్లాం సంప్రదాయాలనూ కూడా పాటించారు. నమాజ్ చదవడం, అల్-ఫతీహా మననం, ఖొరాన్ అధ్యయనం వంటి ఆచారాలను ప్రోత్సహించారు కాని చాలా ఇతర ఆచారాలను పాటించలేదు. ఆయన దుస్తులు కూడా సూఫీ ఫకీర్ తరహాలోనే ఉండేవి. మతం, కులం వంటి భేదాలపై ఆధారపడిన విద్వేషాలను పూర్తిగా వ్యతిరేకించారు. అలాగే సనాతన ఛాందస సంప్రదాయాలను, ఏ మతానివైనా గాని, ఖండించారు. తాను ఫకీరుగా ఉన్నా తన అనుయాయులను సామాన్య గృహస్థ జీవనం గడపమని చెప్పారు. ప్రార్థన, భగవన్నామస్మరణ, పుణ్యగ్రంథ పఠనం-వీటిని ప్రోత్సహించారు. ఖొరాన్ చదువమని ముస్లిములకూ, రామాయణం, భగవద్గీత, విష్ణు సహస్రనామ స్తోత్రం వంటివి పారాయణం చేయమని హిందువులకూ ఉపదేశించారు. నీతి బద్ధమైన జీవనం గడపమనీ, ఇతరులను ప్రేమించి సహాయం చేయమనీ చెప్పారు. తన భక్తులకు రెండు ముఖ్యమైన లక్షణాలు అలవరచుకోమని పదేపదే చెప్పారు - అవి శ్రద్ధ (విశ్వాసం, భక్తి, దీక్ష), సబూరి (ఓర్పు, సాధన). నాస్తికత్వాన్ని తప్పు పట్టారు. అశ్రద్ధ చేయకుండా బాధ్యతలు నెరవేర్చాలనీ, వ్యామోహానికి లొంగకుండా తృప్తులు కావాలనీ ఉపదేశించారు. రెండు మతాల గ్రంధాలనూ సాయిబాబా ఆదరించి వ్యాఖ్యానించారు. వాటిపై ఆయనకు లోతైన పరిజ్ఞానం ఉందని ఆయనతో ఉన్నవారు చెప్పారు. హిందూ మత విషయాలపై బాబా వ్యాఖ్యానాలలో అద్వైతం, భక్తి అంశాలు కలగలిసి ఉండేవి. తన నివాస స్థానమైన మసీదుకు ద్వారకామాయి అని పేరు పెట్టుకున్నారు. భగవంతుడు అంతటా, అందరిలోనూ ఉన్నాడ నేది బాబా బోధనలలో ఒక ముఖ్యాంశం. సాయిబాబా ఉపదేశాలు ఇస్లామిక్ సిద్ధాంతాలకూ, ఉపనిషత్సూత్రాలకూ కూడా సరిపోతాయి. ఈ లోకం నశ్వరమనీ, భగవంతుడిచ్చే మోక్షమే శాశ్వతమనీ చెప్పారు. సాధనలో గురువు ప్రాముఖ్య తను గురించీ, గురువునే దేవుడిగా భావించమనీ పదేపదే చెప్పారు. పూర్వపు కర్మల కారణంగా వివిధ ఫలితాలు సంభవిస్తాయని కూడా చెప్పారు. సాయిబాబా రచించిన గ్రంధాలేవీ లేవు. సాయిబాబా బోధనలు మౌఖికంగానే శిష్యులకు లభించాయి. అవి పెద్ద పెద్ద ఉపన్యాసాలు కావు. సమయానుసారంగా చేసిన చిన్న చిన్న ఉపదేశాలు. తన వద్దకు దర్శనానికి వచ్చిన వారిని తరచు సాయిబాబా దక్షిణ అడుగుతుండేవాడు. అలా వచ్చిన ధనాన్ని పేదలకు పంచిపెట్టేవారు. మిగిలిన కొద్దిపాటి ధనంతో పుగాకు,

-- సశేషం --

## సంకీర్తన

# మహిళోద్యమానికి వేదికగా కొత్తగూడెం

## సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వి.సంధ్య




కొత్తగూడెం : ఉద్యమాల్లో స్ఫూర్తిని చాటుతున్న కొత్తగూడెం ప్రాంత మహిళల స్ఫూర్తిగా 22, 23 తేదీల్లో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభలను కొత్తగూడెంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వి.సంధ్య తెలిపారు. ఆమె ఇఫ్టూ కార్యాలయంలో ఏర్పాటైన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ ప్రాంతవాసులకు ఎలాంటి ఉపయోగం లేని విమానాశ్రయం ప్రతిపాదనను విరమించుకోవాలని తాను పలుమార్లు పర్యటించినప్పుడు ఈ ప్రాంత మహిళలు చూపించి ఉద్యమ స్ఫూర్తిని ఆమె ప్రశంసించారు. రాష్ట్ర మహాసభల నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం పట్టణంలో ప్రదర్శనను నిర్వహించి కొత్తగూడెం క్లబ్‌లో బహిరంగసభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మార్కెట్ యార్డు నుంచి కొత్తగూడెం క్లబ్‌దాకా ప్రదర్శన కొనసాగుతుందన్నారు. తాను అధ్యక్షత వహించే ఈ బహిరంగ సభలో ఆదివాసీ హక్కుల కార్యకర్త సోనిసోరి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. కాకతీయ ప్రొఫెసర్ కాత్యాయిని విద్మహే, న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు, పీవోడబ్ల్యూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.విష్ణు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బి.అనసూయ, ఇఫ్టూ రాష్ట్ర నాయకుడు ఎల్.విశ్వనాథం, రాష్ట్ర నాయకురాలు నిర్మల ఈ బహిరంగ సభలో ప్రసంగిస్తారని తెలిపారు. మహిళలు పెద్దఎత్తున ఈ ప్రదర్శనలో, బహిరంగసభలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. మహాసభల్లో భాగంగా 22నుంచి రెండు రోజులపాటు కొత్తగూడెంలోని ఉర్దూఘర్‌లో ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. ప్రతినిధుల సభలో హక్కుల కార్యకర్త బేలా భాటియా ప్రారంభోపన్యాసం చేస్తారని, సింగరేణి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ స్వర్ణ అధ్యక్షోపన్యాసం చేస్తారని తెలిపారు. సమావేశంలో పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి నిర్మల, అధ్యక్షురాలు మంజుల, హైదరాబాద్ నగర నాయకులు సరళ, భండారు విజయ, రాయల జ్యోతి పాల్గొన్నారు.

# గ్రంథాలయాల బలోపేతానికి కృషి

వెల్దుర్తి: జిల్లాలో ఉన్న గ్రంథాలయాలను అభివృద్ధి చేసేందుకు, మెదక్ పట్టణంలో రూ.కోటితో భవన నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు గ్రంథాలయ సంస్థ జిల్లా ఛైర్మన్ చంద్రాగౌడ్ పేర్కొన్నారు. వెల్దుర్తికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. మంత్రి హరీశ్‌రావు మెదక్‌లో నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారని, ఉపసభాపతి పద్మ సహకారంతో ఎకరా స్థలంలో రూ.కోటితో భవనం నిర్మిస్తామన్నారు. మండల కేంద్రాల్లోని గ్రంథాలయ భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, వీటి మరమ్మతులకు రూ.10 లక్షల చొప్పున మంజూరు చేయించేందుకు చొరవ చూపుతామన్నారు. గ్రంథాలయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో సిబ్బంది క్రమబద్ధీకరణ విషయమై ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరికి ప్రతిపాదనలు పంపించామన్నారు. గ్రామ పంచాయతీలు రూ.5 వేలు చెల్లిస్తే పల్లెల్లో చిన్నపాటి గ్రంథాలయాలను ఏర్పాటుచేస్తామని వివిధ దినపత్రికలు, పుస్తకాలు సరఫరా చేస్తామని చెప్పారు. స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామిక వెత్తలతో కూడా చర్చించి గ్రంథాలయాల బలోపేతానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు.

## జీవ వైవిధ్యంతో మానవ జీవితం ప్రభావితం

కొత్తగూడెం : జీవవైవిధ్యం మానవ జీవితానికి సంబంధించిన ప్రతి విషయాన్ని ప్రభావితం చేయడమే కాకుండా మనకెన్నో లాభాలను సమకూర్చి పెడుతుందని కాకతీయ విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం.సురేఖ అన్నారు. సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో మొక్కల జీవవైవిధ్యం అనే అంశంపై ఆమె విస్తృత ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవావరణం ఆరోగ్యవంతంగా, నిలకడగా ప్రవర్తించేందుకు సుసంపన్నమైన జీవ వైవిధ్యం అవసరమన్నారు. ఇది కలిగించే లాభాల్లో కొన్ని వస్తురూపంలో ఉండి వెంటనే సేకరించి విక్రయించుకోవచ్చన్నారు. ఈ వస్తు సమూహంలో వ్యవసాయ పంటలనుంచి లభించే ఆహార పదార్థాలు, రోగనివారణకు ఉపయోగించే మందులు, వస్త్ర తయారీకి పనికివచ్చే నారలు మొదలైనవి ఉన్నాయన్నారు. కరస్పాండెంట రాంనారాయణ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ శైలజారఘూన్సీ అధ్యక్షతన ఏర్పాటైన ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర అధ్యాపకులు ఎం.పుష్పలత, బి.సరోజ, సీహెచ్.సుమలత, బయోటెక్నాలజీ అధ్యాపకురాలు సీహెచ్ పావని పాల్గొన్నారు.

# పార్టీకి కట్టుబడేవారే నిలుస్తారు

## తెదేపా జాతీయ అధికార ప్రతినిధి దయాకర్‌రెడ్డి




మహబూబ్‌నగర్ : పదవులు ఆశించి వచ్చే వారు పదవుల కోసమే పోతారని, పార్టీ విధానాలు, పార్టీకి కట్టుబడి ప్రజలతో మమేకమయ్యే వారే నిలుస్తారని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి కొత్తకోట దయాకర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎం.చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో దయాకర్‌రెడ్డి మాట్లాడారు. పార్టీ కార్యకర్తల కోసం ప్రజల్లో మమేకమయ్యేందుకు పాదయాత్ర చేపడతామని పేర్కొన్నారు. తెదేపాలో మడమ తిప్పే నాయకులు లేరని, ప్రజల కోసం ఉద్భవించిన పార్టీ ఇది అన్నారు. గ్రామ స్థాయిలో పార్టీ పటిష్ఠంగా ఉందని, ముందుండి నడిపించే నాయకత్వం లేదన్నారు. కేవలం కొద్ది మంది కారణంగా పార్టీ భ్రష్టుపట్టిపోయిందని విమర్శించారు. జిల్లా కమిటీని అన్ని నియోజకవర్గ, మండల కమిటీల ఆధ్వర్యంలో ఎన్నుకొని, ఈ కమిటీతోనే 2019 ఎన్నికల్లో ముందుకు వెళ్దామన్నారు. జిల్లా అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసుకునేందుకు మంచి కార్యవర్గాన్ని ఎన్నుకుందామన్నారు. పార్టీ కోసం పనిచేసే వారి పేర్లను ఇస్తే జిల్లా కమిటీని పూర్తిస్థాయిలో విస్తరించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను ప్రజల్లో తీసుకెళ్దామన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎన్పీ వెంకటేశ్ మాట్లాడుతూ పదవుల కోసం కొందరు నాయకులు పార్టీ వీడితే కార్యకర్తలు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదన్నారు.

కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జయశ్రీ, కార్యదర్శులు నాగేశ్వర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్ గౌడ్, నాయకులు మాల్యాద్రి రెడ్డి, షౌకత్ అలి, తిరుమలయ్య, ఎం.రమేశ్, చంద్రశేఖర్‌రెడ్డి, ఇక్బాల్ పహిల్వాన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంట కోత ప్రయోగ ఫలితాలను రైతులకు అందించాలి

## జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్

భువనగిరి : పంట కోత ప్రయోగ ఫలితాలపై రైతులకు అవగాహన కల్గించాలని జిల్లా కలెక్టర్ అనితా రామచంద్రన్ వ్యవసాయాధికారులను ఆదేశించారు. భువనగిరి మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ విస్తరణాధికారులు, ముఖ్య ప్రణాళిక శాఖ సహాయ గణాంకాధికారులు, ఏవోలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మార్గదర్శకాలకు లోబడి నిర్దేశించిన కాల వ్యవధిలో పంట కోత ప్రయోగాలను పూర్తి చేసి సత్ఫలితాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవలి వర్షంతో పంట నష్టపోయిన రైతుల వివరాలను తక్షణమే సేకరించాలన్నారు. ఇప్పటి వరకు పంట రుణాలు పొందిన, పొందని రైతులు వివరాలు, పంట బీమ ప్రీమియం చెల్లించిన వారి వివరాలు సేకరించక పోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పదే పదే పంట రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతుంటే మీరు కల్పించుకొని వెంటనే విడుదల అయ్యేలా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అధికారులపై మండిపడ్డారు. పంట బీమా ప్రీమియం చెల్లించిన రైతుల జాబితా అధికారుల వద్ద లేకుంటే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. రైతుల కోసం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాల ద్వారా లబ్ధి పొందేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు.

ఇకనైనా పంటలు సాగు చేసి వర్షం, ప్రకృతి వైపరీత్యంతో పంటలు నష్టపోయే రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జేసీ రవినాయక్ మాట్లాడుతూ పంట కోత ప్రయోగాలపై కలిగే లాభాలను వివరించారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళికాధికారి డాక్టర్ సురేందర్, జిల్లా వ్యవసాయాధికారి హరినాథ్‌బాబు, సహాయ వ్యవసాయ సంచాల కులు, ఏవోలు, ఏఈవోలు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో రోగులకు మెరుగైన సేవలు

జడ్చర్ల : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రోగులకు మెరుగైన సేవలు రాష్ట్రంలో అందించడానికి ఈ-ఆసుపత్రి సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. జడ్చర్ల మండల కేంద్రంలోని బాదేపల్లి కమ్యూనిటీ ఆసుపత్రిలో ఈ-ఆసుపత్రి సేవలను మంత్రి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆన్‌లైన్ ద్వారా రోగి వివరాలు నమోదు చేసిన పత్రాలను అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. ఈ-ఆసుపత్రుల ముఖ్యఉద్దేశం రోగులకు మెరుగైన సేవలు అందించడమేనన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగుల వివరాలు నమోదు చేసిన సమయంలో వారికి ఐడీ నంబరు వస్తుందని తెలిపారు. దీంతో రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లిన ఆ రోగికి సంబంధించిన వివరాలు ఆన్‌లైన్ ఉంటాయన్నారు. దీంతో మెరుగైన సేవలు అందించడానికి వీలు ఉంటుందన్నారు. అన్ని ఆసుపత్రులో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు నరేంద్ర, సిబ్బంది తెరాస నాయకులు బి.శివకుమార్, గోవర్ధన్‌రెడ్డి, రవిశంకర్, మురళి,యాదయ్య పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి

భూదాన్‌పోచంపల్లి : నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఎస్ఆర్టీఆర్ఐ డైరెక్టర్ కిషోర్‌రెడ్డి తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడారు. భూదాన్ పోచంలిపల్లి మండలం జలాల్‌పురం గ్రామంలోని స్వామిరామానందతీర్థ గ్రామీణ సంస్థ (ఎస్ఆర్టీఆర్ఐ)లో డీడీయుజీకేవై, ఎస్ఆర్టీఆర్ఐ సంయుక్త ఆధ్వర్యంలో వివిధ రకాల కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 10వ తరగతి విద్యార్హతతో 3నెలల శిక్షణ అందించే ద్విచక్ర, త్రి చక్రాల వాహనాల మరమ్మతులు, ఎలక్ట్రానిక్ వస్తువుల మరమ్మతులు(సెల్‌ఫోన్), టైలరింగ్ మిషన్ ఆపరేటర్, ఇంటర్ విద్యార్హతతో 3నెలల శిక్షణ అందించే డి.టి.పి, ప్రింట్ పబ్లిషింగ్ అసిస్టెంట్, కంప్యూటర్ హార్డ్‌వేర్ అసిస్టెంట్, సోలార్ సిస్టమ్ ఇన్‌స్టాలేషన్, సర్వీస్, బీకాం విద్యార్హతతో 3నెలల అకౌంట్స్ అసిస్టెంట్(ట్యాలీ), పదో తరగతి విద్యార్హతతో 4నెలల ఎలక్ట్రీషియన్ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఉచిత వసతి శిక్షణతో పాటు శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు నవంబర్ 1వ తేదీన సంస్థ ఆవరణలో ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని కోరారు. అదనపు సమాచారం కోసం ఫోన్‌నంబరు 99484 66111లో సంప్రదించవచ్చని చెప్పారు.

## బయో-మెకానికల్ అంశంపై అవగాహన సదస్సు

భూదాన్‌పోచంపల్లి : భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు బయో-మెకానికల్ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఏసియా, డ్యూరా ఆటోమెటిక్ కంపెనీ చీఫ్ ఇంజినీర్ రఘువేమ రాజు పాల్గొని ప్రసంగించారు. మెకానికల్ ఇంజినీరింగ్‌ను బయోలాజికల్ సైన్స్‌తో ఎలా అనుసంధానించవచ్చో వివరించారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు దుర్గా సుకుమార్, చంద్రశేఖర్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కబడ్డీకి పెరుగుతున్న ఆదరణ

## జిల్లాలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి



మునుగోడు : కబడ్డీకి క్రికెట్ క్రీడతో సమానంగా ఆదరణ పెరుగుతోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. నల్గొండ జిల్లా మునుగోడు మండలంలోని పలివెల గ్రామంలో 63వ పాఠశాలల క్రీడా సమాఖ్య రాష్ట్ర అంతర జిల్లాల అండర్-17 బాలబాలికల కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. అంతకుముందు గ్రామంలో రూ.2.59కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం పలివెల పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. పాఠశాలల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు శాశ్వత పీఈటీలు లేనిచోట తాత్కాలిక పద్ధతిలోనైనా వారిని నియమించాలని డీఈవోకు సూచించారు. చదువంటే మార్కులు, ఉద్యోగాలు సాధించటం మాత్రమే కాదని, దానితో పాటు ఉల్లాసంగా ఉండేందుకు ఆటలు ముఖ్యమన్నారు. జడ్పీ ఛైర్మన్ బాలునాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి పోటీలను ఓ మారుమూల గ్రామంలో నిర్వహించడం శుభసూచకమని తెలిపారు.

కబడ్డీ పోటీల నిర్వహణకు పటిష్ఠమైన ఏర్పాట్లు చేశామని నల్గొండ కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. మారుమూల గ్రామంలో రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణకు సహకరించిన మంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. స్థానిక జడ్పీటీసీ సభ్యుడు జాజుల అంజయ్యగౌడ్, డీఈవో వెంకటనర్సమ్మ, పీఆర్ఈఈ దయాకర్‌రెడ్డి, డీఈఈ రఘుపతి, ఎంపీపీ మేడి నాగలక్ష్మి, మండల ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్, తెలంగాణ ఎస్జీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కుంభం రామిరెడ్డి, నాగిరెడ్డి, నర్సింహ, చెరుకుపల్లి భారతమ్మ, పద్మ పాల్గొన్నారు.

# తిరుమల తరహాలో యాదాద్రికి భద్రత

## సీపీ మహేష్ భగవత్



యాదగిరిగుట్ట : తిరుమల తిరుపతి తరహాలోనే యాదాద్రి దేవస్థానానికి, చుట్టు పక్కల ప్రాంతాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తామని రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భగవత్ తెలిపారు. యాదగిరిగుట్ట ఠాణా ఆవరణలో రూ.26 లక్షలతో నూతనంగా నిర్మించిన నిఘానేత్రాల (సీసీ కెమెరాల) నిర్వాహణ కార్యాలయం, సర్కిల్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే గొంగిడి సునీత, జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డితో కలిసి ప్రారంభించి పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ మాట్లాడారు. యాదాద్రి దేవస్థానం ప్రపంచ ఆధ్యాత్మిక క్షేత్రాలలో ఒకటిగా, గొప్ప పర్యాటక క్షేత్రంగా అన్ని హంగులతో ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో అందుకు తగ్గ భద్రత మరింత కట్టుదిట్టం చేసే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. యాదాద్రిలో ప్రత్యేక కంట్రోల్ రూమును ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తామన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటి వరకు 11 మండలాల్లో నిఘానేత్రాలను ఏర్పాటు చేశామని, మిగిలిన 5 మండలలోనూ త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ఏడాది చివరిలోగా జిల్లా మొత్తం అనుసంధానమైన విషయాన్ని ప్రకటించి ఓ కార్యక్రమం చేపడుతామన్నారు. యాదగిరిగుట్ట, ఆలేరు, తుర్కపల్లి, మోటకొండూర్, రాజపేట మండలాలలో రూ.42 లక్షలతో 148 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో 40 గుట్ట పట్టణంలోనే ఉన్నాయని చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను అభినందించి, సన్మానించారు.

నిఘానేత్రాల ఏర్పాటుకు దాతలు అందించిన సాయం నేత్రదానం లాంటిదని ఎమ్మెల్యే సునీత అభివర్ణించారు. ఒక్క సీసీ కెమెరా వంద మందితో సమానమన్నారు. మనుషుల కళ్లుగప్పి వెళ్లవచ్చేమే కానీ నిఘానేత్రం కళ్లు గప్పడం కష్టమన్నారు.

నేరాల అదుపులో నిఘానేత్రాల ప్రాధాన్యం ఎంతో ఉందని కలెక్టర్ అనితారామచంద్రన్ అన్నారు. దొంగతనాలు, అక్రమ రవాణాలు, పోకిరీల బెడద, గొడవలు, ప్రమాదాలు ప్రతీ విషయం కెమెరాల్లో నిక్షిప్తమై నేరాల నియంత్రణకు దోహదపడుతాయన్నారు. ప్రతీ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొనే విధంగా చైతన్యం కావాలని సూచించారు. అంతకుముందు కార్యాలయంలో నిఘానేత్రాల పనితీరును తెరపై పరిశీలించారు. దూరంగా ఉన్న వాహనం జూమ్ ద్వారా నెంబర్‌ను గుర్తించే పద్ధతి చూసి అచ్చెరువొందారు.

కార్యక్రమంలో ఏసీపీ మోహన్‌రెడ్డి, సీఐలు ఆంజనేయులు, రఘువీర్‌రెడ్డి, గుట్ట ఎంపీపీ స్వప్న, జడ్పీటీసీ సభ్యురాలు కమలమ్మ, సర్పంచి స్వామి, ఎస్సైలు లింగయ్య, నాగిరెడ్డి, నాయకులు గొంగిడి మహేందర్‌రెడ్డి, బీర్ల అయిలయ్య, ఆంజనేయులు, వెంకటయ్య, ఆరె యాదగిరి, కొండల్‌రెడ్డి, సీస కృష్ణ, వినోద్, శత్రఘ్న, నర్సింహ పాల్గొన్నారు.

# జోనల్ వ్యవస్థపై ఉద్యోగ సంఘాల అభిప్రాయాలు తీసుకోవాలి

## టీఎన్జీవోస్ జిల్లా గౌరవాధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి



మహబూబ్‌నగర్ : రాష్ట్ర ప్రభుత్వం జోనల్ వ్యవస్థపై అభిప్రాయాలు సేకరిస్తున్న క్రమంలో జిల్లా స్థాయిలో ఉండే ఉద్యోగ సంఘాల నాయకుల అభిప్రాయలు తీసుకోవాలని టీఎన్జీవోస్ జిల్లా గౌరవాధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. టీఎన్జీవోస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర స్థాయి సంఘాల నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి నిర్ణయాలు తీసుకోవడం తగదన్నారు. మొదటి జోన్‌లో మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాలతో పాటు వికారాబాద్‌ను చేరుస్తూ సూచన ప్రయాంగా నిర్ణయం తీసుకున్నారని, దీని కారణంగా మళ్లీ మహబూబ్‌నగర్ జిల్లా నష్టపోతుందని అన్నారు. నల్గొండ జిల్లాతో కలిపిన రంగారెడ్డి జిల్లాను మహబూబ్‌నగర్ జోన్‌లోకి మార్చాలని కోరారు. దీనిద్వారా గతంలో ఉమ్మడి జిల్లాలో ఉన్న మండలాలు అన్ని కూడా ఒకే జోన్ పరిధిలో ఉంటాయని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో సైతం ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, దీని కారణంగా నిరుద్యోగులకు ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు సైతం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి రంగారెడ్డి జిల్లా మహబూబ్‌నగర్ జోన్‌లో ఉండే విధంగా చూడాలని కోరారు. గతంలో జోనల్ వ్యవస్థ రద్దు చేసి జోనల్ స్థాయిలో ఉన్న పోస్టులను లోకల్ క్యాడర్ కిందకు తీసుకురావాలని కోరామని, ప్రభుత్వం వాటిని రాష్ట్ర క్యాడర్ పోస్టులుగా మార్చేందుకు ప్రయత్నించిందని చెప్పారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న జోనల్ వ్యవస్థపై అభిప్రాయాలు సేకరించేందుకు ఈ నెల 23న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో రౌండ్‌టేబుల్ సమావేశం టీఎన్జీవోస్ భవనంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఉమ్మడి జిల్లా పరిధిలోని సంఘాలు పాల్గొనాలని కోరారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారావు మాట్లాడుతూ.. గతంలో జోనల్ విధానం కారణంగా జిల్లా ఎక్కువగా నష్టపోయిందని, ఇప్పటికైన న్యాయం చేయాలన్నారు. ఉద్యోగుల కోసం అన్ని జిల్లాల్లో వెల్‌నెస్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం మహబూబ్‌నగర్‌లో మాత్రం చేయలేదన్నారు. సమావేశంలో టీఎన్జీవోస్ జిల్లా కోశాధికారి శ్రీధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు చంద్రానాయక్, నాయకులు నారాయణరెడ్డి, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రోటీన్లు ఆరోగ్యానికి అవసరమా?

ప్రోటీన్లు చాలా అవసరం. ఆరోగ్యంగా ఉండాలంటే వీటి అవసరం ఎంతైనా ఉంది. శరీరానికి పోషకాలు అందాలంటే.. అవి విటమిన్స్, ప్రోటీన్ల ద్వారానే. ప్రోటీన్లు వ్యాధులను నిరోధిస్తాయి. పిల్లల పెరుగుదలకు ప్రోటీన్లు ఎంతగానో ఉపయోగపడతాయి. ప్రోటీన్ శక్తి శరీరానికి చాలా అవసరం. ఈ ప్రోటీన్లు ధాన్యాలు, పప్పు దినుసులు, కూరగాయలు, మాంసం మొదలైన వాటిల్లో ఉంటాయి. సోయాలో ప్రోటీన్లు పుష్కలంగా ఉన్నాయి. వంద గ్రాముల సోయాలో 43 గ్రాముల ప్రోటీన్లు దాగివున్నాయి. మాంసంతో ధీటుగా సోయాలో ఈ ప్రోటీన్స్ లభిస్తాయి. పాలు, పెరుగు, మజ్జిగ, కోడిగుడ్డు, మీట్, చేపలు వంటి వాటిల్లో ప్రోటీనులున్నాయి.

పిల్లల పెరుగుదల కోడిగుడ్డు, పాలు ఎంతగానో సహకరిస్తాయి.

గోధుమలు, మొక్కజొన్న, సజ్జలు, రాగి, బియ్యం వంటి వాటిల్లోనూ ప్రోటీనులు పుష్కలంగా ఉన్నాయి.

ఇంకా మినపప్పు, కందిపప్పు, బఠాణీలు, చిక్కుడు, బీన్స్ గింజల్లో ప్రోటీన్లున్నాయి.


ఇవి గాకుండా జీడిపప్పు, వేరుశెనగ, ఆక్రూట్, బంగాళా దుంప, కేరట్, బీట్‌రూట్‌లలో ఉన్న ప్రోటీన్స్ శరీరానికి ఎంతో మేలు చేస్తాయని న్యూట్రీషన్లు అంటున్నారు.

# పిల్లలకు అన్నం పెట్టద్దు



వాషింగ్టన్: ఏడాదిలోపు వయసున్న శిశువులకు అన్నం పెట్టడం మంచిది కాదని అమెరికా శాస్త్రజ్ఞులంటున్నారు. అన్నం తినే పిల్లల మూత్రంలో ఆర్సెనిక్ గాఢత ఎక్కువగా ఉన్నట్లు వారు కనుగొన్నారు. గర్భంలో ఉన్న పిండంపై, శిశువు జన్మించాక తొలినాళ్లలో కూడా రోగనిరోధక శక్తి, నరాల అభివృద్ధిపై ఆర్సెనిక్ వ్యతిరేక ప్రభావం చూపుతుందని గత పరిశోధనలు తేల్చాయి. పాలిష్ పట్టిన బియ్యంలో ఆర్సెనిక్ గాఢత, శిశువులకు ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన 200 నానోగ్రామ్/గ్రామ్ కన్నా ఎక్కువ ఉంటుంది. ఒక ఏడాది వరకు వయసున్న పిల్లలు తినే అన్నం, మూత్రంలో ఆర్సెనిక్ గాఢతల మధ్య సంబంధాన్ని డార్ట్‌మౌత్ కళాశాల పరిశోధకులు పరిశీలించారు. 2011-2014 దాకా న్యూహాంప్‌షైర్‌లో జన్మించిన 759 మంది శిశువులపై అధ్యయనం చేశారు.

# గుండెపోటుకు దారితీసే ఛాతీ నొప్పులు




గుండెకు రక్త సరఫరా అయ్యే టప్పుడు ఏ కారణం వల్లనైనా ఇబ్బంది ఏర్పడితే రక్తప్రసరణ కష్టమవుతుంది. రక్తం పూర్తిగా ప్రవహించకపోవడంతో భరించలేని విధంగా ఛాతీలో నొప్పి వస్తుంది. ఆ నొప్పి శరీరంలోని మిగిలిన భాగాలకు కూడా వ్యాపిస్తుంది. ఇలాంటి పరిస్థితిని గుండెపోటు లేదా హార్ట్ ఎటాక్ అని అంటారు. నొప్పి లక్షణాలను బట్టి దానిని మూడు రకాలుగా విభజించడం జరిగింది.

**వేరియంట్ యాంజైనా**

సాధారణంగా విశ్రాంతి తీసుకునే సమయంలో ముఖ్యంగా రాత్రి సమయాల్లో హఠాత్తుగా వచ్చే గుండెనొప్పిని వేరియంట్ యాంజైనా అని అంటారు. ప్రశాంతంగా నిద్రపోతున్న వ్యక్తి ఒక్కసారిగా గుండెనొప్పి వచ్చి మెలికలు తిరిగిపోతాడు. మందు వేసుకోగానే నొప్పి తగ్గుతుంది. నొప్పి అదుపులోకి రాకపోతే వెంటనే వైద్యసహాయం పొందాల్సి ఉంటుంది.

**స్టేబుల్ యాంజైనా** : చాలామందిలో ఎక్కువగా వచ్చే సాధారణమైన గుండెనొప్పి ఇది. ఈ నొప్పికి సరైన సమయంలో గుర్తించి చికిత్స చేయించుకుంటే గుండెపోటుకు గురికాకుండా జాగ్రత్త పడవచ్చు. దీనికి సంబంధించిన గుండెనొప్పి కేవలం కొద్ది నిమిషాలు మాత్రమే ఉంటుంది. కొంచెం విశ్రాంతి తీసుకుంటే తగ్గిపోతుంది. అయితే ఒకసారి ఈ నొప్పి వచ్చినవాళ్లు భవిష్యత్తులో గుండెపోటు వస్తుందని గుర్తించాలి. మెట్లెక్కడం, పరిగెత్తడం, కష్టమైన పనులు చేయడం వంటివాటికి దూరంగా ఉండటం చాలా అవసరం.

**అన్‌స్టేబుల్ యాంజైనా:**

ఎలాంటి కారణాలు తెలియకుండా హఠాత్తుగా వచ్చే గుండెనొప్పిని అన్‌స్టేబుల్ యాంజైనా అని అంటారు. పదిహేను నిమిషాలకు మించి గుండెనొప్పి ఉంటే అది చాలా ప్రమాదకరమైన గుండెపోటుగా భావించి వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. ఎన్ని మందులు వాడినా, విశ్రాంతి తీసుకున్నా ఈ నొప్పి తగ్గదు. దీని లక్షణాలు స్పష్టంగా కనిపించవు. కనుక దీన్ని గుర్తించడం చాలా కష్టం. వెంటనే కార్డియాలజిస్ట్‌ను కలిసి చూపించుకోవాలి.

కారణాలు: గుండెపోటు రావడానికి ఎన్నో కారణాలుంటాయి. వాటిలో ముఖ్యంగా కనిపించేవి కొన్ని. వాటి పట్ల తగిన అవగాహన ఉండాలి. శారీరక శ్రమ అసలు లేకపోవడం వలన ఆహారపు అలవాట్ల వలన 80 శాతం మందిలో శరీరంలోని కొలెస్ట్రాల్ పెరిగి గుండెపోటు వస్తుంది. మానసిక ఆందోళన కారణంగా గుండెమీద ఒత్తిడి పెరిగి గుండెపోటు వస్తుంది. వంశపారంపర్యంగా కూడా 40 శాతం మందిలో ఈ సమస్య కనిపిస్తుంది. మద్యపానం, ధూమపానం వంటివి గుండెపోటు రావడానికి కారణాలు. కొవ్వు పదార్థాలు తక్కువగా తినడం ద్వారా రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోయి గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టడం వలన హార్ట్ ఎటాక్ రావచ్చు. మధుమేహం, హై బీపీ నియంత్రణలో లేనివారిలో గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. స్థూలకాయం, వ్యాయామం లేకపోవడం వంటి కారణాలు కూడా గుండెపోటు రావడానికి దోహదం చేస్తాయి.

లక్షణాలు: రక్తప్రసరణలో అడ్డు ఏర్పడినప్పుడు గుండె కండనారికి కావాల్సిన రక్తం అందకపోతే ఛాతీ మధ్యభాగంలో భరించలేని నొప్పి వస్తుంది. దీనినే గుండెనొప్పి లేదా గుండెపోటు అంటారు. ఈ నొప్పి శరీరంలోని మిగతా భాగాలకు కూడా వ్యాపించడం జరుగుతుంది. మెడ నరాలకు, రెండు భుజాలకు, దవడకు, గడ్డానికి కూడా నొప్పి వస్తుంది. వెన్నుపూసకు కూడా ఈ నొప్పి వ్యాపించవచ్చు. అజీర్తిలాగా కడుపు పైభాగంలో కూడా నొప్పి వస్తుంది. ఈ నొప్పితోపాటు శరీరం చల్లబడిపోవడం, చల్లని చెమటలు పోయడం, బట్టలో మూత్రం పడిపోవడం, వాంతి కావడం, తెలియకుండానే విరేచ నం కావడం, శ్వాస పీల్చుకోవ డం కష్టంగా మారడం మొదలైన లక్షణాలు కనిపిస్తాయి. ఛాతీ ఎడమ భాగంలో వచ్చే నొప్పి ఎడమ భుజానికి, చేతివేళ్ల వరకూ పాకుతుంది. ఛాతీ అంతా బిగించినట్లుగా గుండె భారంగా ఉంటుంది. గొంతు దగ్గర పట్టేసినట్లుగా ఉండి తడి ఆరిపోయి మాట్లాడలేకపోతారు. కళ్లు తిరగడం, స్పృహ తప్పడం జరగవచ్చు. గుండె జబ్బులను హార్ట్ ఎటాక్‌గా నిర్ధారించడానికి చాలా రకాలైన పరీక్షలున్నాయి. అవి ఇ.సి.జి, టిఎంటి, ఎకో కార్డియోగ్రామ్, కరొనరీ యాంజియోగ్రామ్, లిపిడ్ ప్రొఫైల్ మొదలైనవి. వ్యాధి నిర్ధారణ బట్టి చికిత్స ఉంటుంది.

# దంత రక్షణే ప్రధమ రక్షణ



సాధారణంగా ప్రతి మానవుడు తన ఆరోగ్యం పట్ల కాస్తో కూస్తో శ్రద్ధ వహిస్తూనే ఉంటాడు. ముఖ్యంగా సౌందర్య పోషణకు ఎక్కువ శ్రద్ధ తీసుకుంటుంటాడు. బలవర్ధకమైన ఆహారం తీసుకోవడంతో మరింత శక్తివంతంగా ఉండేందుకు ప్రయత్నిస్తుంటాడు. శరీరంలోని ప్రతి భాగం పట్ల ఎంతో జాగ్రత్తలుపడుతుంటాడు.

శిరోజాలకూ అంతే ప్రాధాన్యమిస్తాడు. మన దేహ అంతర్భాగాలు ఆరోగ్యం ఉండాలంటే వాటికి మించిన పరిశుభ్రంగా ఉంచుకోవాలసిన దంతాలపట్ల మాత్రం పెద్దగా శ్రద్ధ చూపడు. ఇది దాదాపు ప్రతి మనవుడి నైజం. దంత పరిరక్షణ లేకపోతే జీర్ణవ్యవస్థ పరిశుభ్రంగా ఉండదన్న కనీస జ్ఞాన్ని విస్మరిస్తుంటాడు. దంత క్షయం ద్వారా వచ్చే వ్యాధుల గురించి సరైన అవగాహన లేక వాటిపట్ల ఏమరపాటుగా ఉంటాడు. గుండె, ఊపిరితుత్తులలాగానే దంతాలను పరిరక్షించుకోవలసిన ఆవశ్యకత ఉందనే విషయాన్ని ప్రతి మనిషీ గుర్తించాలి. దంత రక్షణే దేహ రక్షణ. దంతాలు ఆరోగ్యంగా ఉండడాఇకి నిరోధక చర్యలు తీసుకోవడం చిగుళ్లలో కాల్షియం చేరే సమయం నుంచే ఆరంభం కావాలి. పాల పళ్లలో ఎనామిల్ చేరడం శిశువు గర్భంలో ఉన్నప్పుడే ఆరంభం అవుతుంది. తలి రొమ్ము చీకేటప్పుడు దౌడలకు లభించే వ్యాయామం దౌడలు సక్రమంగా రూపొందేందుకు తోడ్పడుతుంది. దౌడలు, పేలేట్ అడ్డంగా విస్తరించడానికి ఆ విధమైన వ్యాయామం చాలా అవసరం. ముఖ కవళికలు అందంగా రూపొందడానికి కూడా తల్లి రొమ్ము చీకడం తోడ్పడుతుంది. అంతే కాక ఊపిరితిత్తులు బలపడడానికీ దోహదపడుతుంది. శిశు ప్రాయంలో వచ్చే చాలా జబ్బులను నిరోధించే రక్షక జీవ కణాలు తల్లి పాల ద్వారానే శిశువుకు లభిస్తాయి.


**దంత సంరక్షణకు కొన్ని సూత్రాలు :**


పళ్ల మీద పాచి బాగా గారకట్టుకుపోవడం, చిగుళ్లు వాచి ఎర్రబడడం, చిగుళ్ల వెంబడి రక్తం కారటం మొదలైనవన్నీ చిగుళ్ల రోగ లక్షణం. దంతాల మీద పాచి తీయించుకుంటుండాలి. తమలపాకులు నమలడం, నోటిలో పొగాకు పెట్టుకోవడం, పొగత్రాగడం మొదలైన వాటివల్ల చిగుళ్ల రోగాలను తీవ్రతరం చేస్తాయి. అవి కాన్సర్‌కు కూడా దారితీస్తాయి. పచ్చికాయలు, పళ్లు తింటే దంతాలకు ఆరోగ్యం. కొంత మందితో మాట్లాడటానికి ఇష్టపడతాం, మరికొంతమందిని చూస్తేనే చిరాకు వస్తుంది. ఎందుకంటే కొందరు నోటి దుర్వాసన సర్వ సాధారణంగా అందరూ ఎదుర్కొనే సమస్య. అసలు నోటి దుర్వాసన ఎందుకు వస్తుంది? మన ఆహారపు అలవాట్లు అందుకు కారణమా, మరింకేదైనా సమస్య కావచ్చా? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు ఇవిగో... 1. మన నోటిలోని పలు బ్యాక్టీరియా విడుదల చేసే వాయువులు దంతాలు, చిగుళ్లూ, నాలుక పై ఒక పూతగా ఏర్పడి నోటి దుర్వాసనకు కారణం కావచ్చు.

2. సాధారణంగా పళ్ల సందుల్లో ఇరుక్కున్న ఆహార పదార్థాలు వల్ల నోటి దుర్వాసన సమస్య తలెత్తుతుంది.అలాగే కట్టుడు పళ్లూ ఉంటే వాటిని సరైన రీతిలో శుభ్రపరచకపోయినా ఈ దుర్వాసన సమస్య వస్తుంది. పళ్లూ తోముకుంటె నోటి దుర్వాసన పోతుందనుకుంటే పొరపాటు.

పళ్లూ శుభ్రంగా తోముకున్న కేవలం 60శాతం అదీ కూడా దంతాలపై భాగం మాత్రమే శుభ్రపడుతుంది.


# భైరవకోన - అద్భుత గుహాలయాలు !





ఆంధ్రప్రదేశ్ లో నల్లమల అటవీ ప్రాంతంలో శివాలయాలకు కొదువలేదు. ఆ శివాలయం చిన్నదైనా, పెద్దదైనా అక్కడికి వెళ్లిరావటానికి భక్తులు పరవశించిపోతుంటారు. అలాంటి శివాలయాలలో ఒకటి భైరవకోన లో కలదు. శివాలయమే కాదు, పార్వతీదేవి ఆలయం, దేవీదేవతల శిలారూపాలు, గ్రానైట్ శిలలతో చెక్కబడ్డ శివలింగాలు, ఆకాశగంగ ను తలపించేలా జలపాతం, చుట్టూ ఆహ్లాదకరమైన ప్రక ృతి ఇవన్నీ కూడా యాత్రికులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఎక్కడ ఉంది ? భైరవకోన, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం -ప్రకాశం జిల్లా - చంద్రశేఖరపురం మండలంలోని కొత్తపల్లి గ్రామం సమీపాన కలదు. కొత్తపల్లి గ్రామం నుండి కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలో భైరవకోన క్షేత్రం కలదు.

ఎలా వెళ్ళాలి? ప్రకాశం నుండి ప్రతిరోజూ నిర్దిష్ట సమయంలో 'భైరవకోన' కు ప్రభుత్వ బస్సులు తిరుగుతుంటాయి. ప్రకాశం నుండి భైరవకోన కోన 70 కిలోమీటర్ల దూరంలో కలదు. కొత్తపల్లి, అంబవరం గ్రామాల నుండి కూడా భైరవకోన కు ప్రభుత్వ బస్సులు, ప్రవేట్ జీపులు, ఆటోలు దొరుకుతాయి. ప్రకాశం జిల్లా గిద్దలూరు సమీపంలో గల నెమలిగుండం చూసొద్దామా ! శివాలయం భైరవకోన లో ప్రసిద్ధిగాంచిన శివాలయం కలదు. దేనిని క్రీ.శ. 9 వ శతాబ్దంలో నిర్మించారు. పల్లవ రాజుల అదుతే శిల్పకళకు నెలవు ఈ భైరవకోన. కొండల్ని తొలచి గుహాలయాలుగా నిర్మించడం అన్నది అప్పట్లో ఒక గొప్ప అదుతే కళ. గుహల గోడలపై చెక్కిన శిల్పాలు పల్లవుల శిల్పకళ ను గోచరిస్తుంది. స్థలపురాణం ప్రకారం, క ృతయుగం నృసింహాలయంలో ప్రహ్లాదుడు నియమించిన అర్చకుడు భైరవుడు. ప్రహ్లాదుడు చనిపోయాక ఈ గుడిని పట్టించుకొనే నాధుడు లేక పొట్టకూటి కోసం భైరవుడు దారిదోపిడీలకు పాల్పడేవాడు. అందుకు ఆగ్రహించిన న ృసింహస్వామి రాక్షసుడు అవ్వమని, తనకంటికి కనిపించకుండా భక్తులు తెచ్చినది ఏదైనా తన ప్రసాదంగా స్వీకరించమని, కలియుగానంతరం మరలా తనను సేవించవచ్చని చెబుతాడు. నాటి నుండి నేటివరకుభైరవుడు భైరవకోన లో పూజలు అందుకుంటున్నాడు.



**శ్రీ దుర్గా భైరవేశ్వర స్వామి దేవాలయం**

చిత్రకృప : ఎనిమిది శివాలయాలు నల్లమల అభయారణ్యంలో ఎక్కడ చూసిన దేవీదేవతలు శిల్పాలే దర్శనమిస్తుంటాయి. ఓ కొండ రాతిని తొలిచి అందులో ఎనిమిది శివాలయాలను చెక్కిన వైనం ఎంతో అపురూపంగా అనిపిస్తుంది. వీటన్నింటినీ ఒకేసారి దర్శించుకోవచ్చు. అన్ని ఆలయాల్లో గరేగుడి, వరండాలు, స్తంభాలు అన్నీ కూడా కొండ రాయితోనే మలచడం విశేషం. శివలింగాలను మాత్రేమే గ్రానైట్ రాయితో చెక్కి ప్రతిష్టించారు. దక్షిణ పూరీ క్షేత్రం - వడాలి, కృషా? జిల్లా ! ఒకేచోట ముగ్గురుమూర్తులు ఎనిమిది గుహలలో ఒకటి ఉత్తరముఖంగా (మొదటిది), మిగిలిన ఏడు గుహలు తూర్పుముఖంగా ఉంటాయి. మొదటిగుహ : తలపాగా ధరించిన ద్వారపాలకులు ఈ గుహ ప్రధాన ఆకర్షణ. ఉత్తరముఖంగా ఉంటుంది. గరేగుడికి ఎదురుగా నంది విగ్రహం ఉంటుంది. అఖండజ్యోతి దర్శనానికి వెళ్ళే మెట్లు, అఖండ జ్యోతి ఉన్న గుహ

రెండవ గుహ - ఏడవ గుహ : రెండవ గుహ మొదలు ఏడవ గుహ వరకు ఆలయాలన్నీ తూర్పు ముఖంగానే ఉంటాయి. గరేగుడి అన్నింటిలో గ్రానైట్ తో చెక్కబడిన శివలింగాలను ప్రతిష్టించారు. ఎనిమిదో గుహ : ఎనిమిదో గుహ ప్రత్యేకమైనది. లింగంతో పాటు బ్రహ్మ, విషు? బొమ్మలను చెక్కి ఉండటం విశేషం. అమ్మవారిగుడి : భైరవకోన క్షేత్రంలో అమ్మవారి గుడి నూతనంగా నిర్మించారు. ఆలయంలో ప్రతిష్టించిన విగ్రహం మాత్రం పురాతనమైనది. ఈ గుడి అడవిలో ఉన్నందున ప్రతిరోజూ కాకుండా, శుక్రవారం అర్చిస్తారు. పండుగలు, పర్వదినాలలో ఉత్సవాలు నిర్వహిస్తారు.

భైరవకోన జలపాతం

జలపాతం భైరవకోన లో కొండల మధ్య నుంచి దూకే జలపాతం యాత్రికులను విశేషంగా ఆకర్షిస్తుంది. ఈ జలపాతం కింద పిల్లలు, పెద్దలు తడుస్తూ ఆనందించవచ్చు. నింగిని తాకేలా వ ృక్షాలు, పక్షులకిలకిలారావాలు, ఆహ్లాదభరితవాతావరణం తప్పక ఉత్సాహాన్ని కలిగిస్తాయి.

ఏపీలోని ఈ శివాలయాలను మీరెప్పుడైనా విన్నారా ? పౌర?మి అందాలు ప్రతి సంవత్సరం కార్తీకపౌర్ణమి రోజున చంద్రబింబం, అక్కడి ఆలయాలనికి మూడు అడుగుల కింద ప్రవహించే సెలయేటిలో పడి, దుర్గాదేవి విగ్రహం పై పడుతుంది. ఈ అదుతే దృశ్యాన్ని తిలకించేందుకు భక్తులు ఆ రోజున అధికంగా తరలివస్తుంటారు.

# చిత్రభాను

## జవాన్ వచ్చేస్తున్నాడు..!

మెగా హీరో సాయిధరమ్ తేజ్ నటించిన జవాన్ చిత్రం విడుదల తేదీని ప్రకటించారు. డిసెంబరు 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ విషయాన్ని చిత్ర దర్శకుడు అధికారికంగా ప్రకటించారు. అక్టోబర్ 20నే ఇది విడుదల కావాల్సి ఉండగా.. కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. అరుణాచల్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించిన ఈ చిత్రానికి బి.వి.ఎస్.రవి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో సాయిధరమ్ సరసన మెహరీన్ కథానాయికగా నటించింది. తమన్ ఈ చిత్రానికి స్వరాలు సమకూర్చారు.




జవాన్ చిత్రం తర్వాత సాయిధరమ్.. వి.వి.వినాయక్ దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. సి.కె.ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సి.కళ్యాణ్ నిర్మిస్తున్నారు. ఎస్.ఎస్.తమన్ స్వరాలు అందిస్తున్నారు. ఇంకా ఈ చిత్రం టైటిల్‌ను ఇంకా ఖరారు చేయలేదు. ఇటీవల సాయిధరమ్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం తొలి పోస్టర్‌ను విడుదల చేశారు.

## కోహ్లీ-అనుష్క ప్రచార ప్రకటన ఇదే!

భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీ తన ప్రియురాలు, బాలీవుడ్ నటి అనుష్క శర్మతో కలిసి ఓ ప్రచార ప్రకటనలో నటిస్తున్నారని గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. ప్రముఖ వస్త్ర విక్రయ సంస్థకు చెందిన మోహే బ్రాండ్‌కు అనుష్క ఇటీవల ప్రచారకర్తగా నియమితులయ్యారు.



తాజాగా కోహ్లీ-అనుష్క కలిసి నటించిన ప్రచార ప్రకటన ఇదే అంటూ సోషల్‌మీడియాలో ఓ వీడియో చక్కర్లు కొడుతోంది. కోహ్లీతో కలిసి అనుష్క శర్మ ప్రచార ప్రకటన చేయనున్నారని ఆ సంస్థ నిర్వాహకులు గతంలో వెల్లడించారు. కొత్త వివాహ కలెక్షన్‌ను విడుదల చేయడంతో పాటు విక్రయశాలల సంఖ్యను రెట్టింపు చేయడానికి మోహే సన్నాహాలు చేస్తోందని ఆ సంస్థ ఎండీ రవీ మోదీ తెలిపారు. ఇప్పుడు ఈ వీడియో కూడా బయటకు రావడంతో ఆ ప్రకటన ఇదే అంటూ అభిమానులు సంబరపడిపోతున్నారు. ఈ వీడియోలో ఓ పెళ్లి వేడుకకు సంప్రదాయ దుస్తుల్లో హాజరైన కోహ్లీ-అనుష్క జోడీ ఆకట్టుకుంది. సుమారు నిమిషం 30 సెకన్ల పాటు ఉన్న ఈ వీడియోను చూసిన నెటిజన్లు విరుష్క జోడీ మధ్య కెమిస్ట్రీని చూసి ఫిదా అయిపోతున్నారు. ఈ జంట ఎంతో బాగుందో, ఈ జంట పెళ్లిపీటలు ఎప్పుడు ఎక్కుతుందో అంటూ నెటిజన్లు తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం మీరూ ఓ లుక్కేసేయండి.

## మళ్లీ గొప్ప మనసు చాటుకున్న అక్షయ్ కుమార్



అమరవీరుల కుటుంబాలకి అక్షయ్ కుమార్ తరపున చెక్కు అందిస్తున్న కొల్లాపూర్ స్పెషల్ ఐ...బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్ మరోసారి మనసున్న మహారాజు అని నిరూపించుకున్నారు. గతంలో చత్తీస్‌ఘడ్‌లో మావోల దాడిలో వీర మరణం పొందిన సీఆర్పీఎఫ్ జవాన్ల కుటుంబాలకి ఆర్థిక సహాయం ప్రకటించిన అక్షయ్ కుమార్ అప్పుడే అభిమానుల చేత రియల్ హీరో అనిపించుకున్న సంగతి తెలిసిందే. ఇదిలావుండగా తాజాగా దీపావళి కానుకగా మరో 103 మంది అమర జవాన్ల కుటుంబాలకి మిఠాయిలు, వారి పిల్లలకు నోట్ బుక్స్‌పాటు ఒక్కో కుటుంబానికి రూ.25,000 చొప్పున ఆర్థిక సహాయం అందించారు అక్షయ్ కుమార్. అయిన వారిని కోల్పోయిన బాధలో వున్న అమర వీరుల కుటుంబాలకి అండగా తాము వున్నామనే ధీమా కల్పించాలనే లక్ష్యంతో 103 అమర జవాన్ల కుటుంబాలని గుర్తించిన మహారాష్ట్ర కొల్లాపూర్ రేంజ్ స్పెషల్ ఐజీ విశ్వాస్ నంగరె పాటిల్.. వారికి మిఠాయిలు పంపించే ఏర్పాట్లు చేశారు. ఐజీ విశ్వాస్ చేస్తున్న ఒక మంచి ప్రయత్నం గురించి తెలుసుకున్న అక్షయ్ కుమార్ తన వంతుగా వారికి మిఠాయిలు, పిల్లలకి నోట్ బుక్స్, ఒక్కో కుటుంబానికి రూ.25,000 చెక్కు అందించేందుకు ముందుకొచ్చారు.

అమరవీరుల కుటుంబాలకి ఈ కానుకలతోపాటే ఓ లేఖను కూడా పంపించారు అక్షయ్. మీరు కోల్పోయింది ఒక అమర వీరుడిని అని, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అతడిని చూసి దేశం గర్విస్తోందని ఆ లేఖలో పేర్కొన్న అక్షయ్ కుమార్.. ఈ దీపావళి పండగ వేళ మీరు అతడిని ఎంతగా మిస్ అవుతున్నారో అర్థం చేసుకోగలను అని వారికి ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. అంతేకాకుండా కోల్పోయిన వారిని తల్చుకుంటూ అక్కడే ఆగిపోకుండా ధైర్యంతో కొత్త ఏడాదిని ప్రారంభించి ముందడుగు వేయాల్సిందిగా సూచిస్తూనే.. దయచేసి తాము పంపిస్తున్న కానుకలని స్వీకరించాల్సిందిగానూ అక్షయ్ కుమార్ ఆ లేఖలో విజ్ఞప్తిచేశారు.

## మరో సంచలనం రేపిన బీజేపీ ఎంపీ



బెంగళూరు : టిప్పు సుల్తాన్ జయంత్యుత్సవాలకు తనను పిలవొద్దని బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి అనంత్ కుమార్ హెగ్డే కర్ణాటక ప్రభుత్వాన్ని కోరారు. కర్ణాటక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అనంత్ కుమార్ రాసిన లేఖలో వచ్చే నెల 10న ప్రభుత్వం నిర్వహించే టిప్పు సుల్తాన్ జయంత్యుత్సవాలకు సంబంధించిన ఆహ్వాన లేఖల్లో తన పేరును చేర్చవద్దని కోరారు. టిప్పు సుల్తాన్ హిందూ వ్యతిరేకి అని స్పష్టం చేశారు. మైసూరు, కూర్గ్‌లలో వేలాదిమంది హిందువులను టిప్పు సుల్తాన్ హత్య చేయించారని తెలిపారు. తీవ్రమైన వ్యతిరేకత ఉన్నప్పటికీ ఈ ఉత్సవాలను నిర్వహిస్తుండటాన్ని ఖండించారు. టిప్పు సుల్తాన్ జయంత్యుత్సవాలపై గత ఏడాది కూడా తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. టిప్పు తన పాలనా కాలంలో కొడగు, శ్రీరంగపట్నంలలో వేలాది హిందువులను హత్య చేయించినట్లు ఆరోపణలు చేశారు. అయినప్పటికీ కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం టిప్పు జయంత్యుత్సవాలను నిర్వహించింది. అనంత్ కుమార్ హెగ్డే ప్రస్తుతం నరేంద్ర మోదీ మంత్రివర్గంలో నైపుణ్యాభివృద్ధి, ఎంటర్‌ప్రెన్యూవర్‌షిప్ శాఖల సహాయ మంత్రిగా ఉన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తాం: అమర్‌సింగ్




విజయవాడ: అగ్రిగోల్డ్ బాధితులు అందరికీ న్యాయం చేస్తామని సమాజ్‌వాదీ పార్టీ ముఖ్య నేత, రాజ్యసభ ఎంపీ అమర్ సింగ్ తెలిపారు. కోర్టు ఆదేశాల ప్రకారం డిపాజిటర్లకు డబ్బులు చెల్లిస్తామని చెప్పారు. శనివారం విజయవాడ విచ్చేసిన ఆయన కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... అగ్రిగోల్డ్ బాధితులకు మేలు జరగాలని అమ్మవారిని వేడుకున్నట్టు వెల్లడించారు. పార్టీలకు అతీతంగా సమస్య పరిష్కారానికి అందరూ కృషి చేయాలని ఆయన అభిలషించారు. సోదరుడు సుభాష్ చంద్ర తన ఫౌండేషన్ ద్వారా అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావడం శుభ పరిణామమని పేర్కొన్నారు.

లాభాపేక్షతో ఈ కార్యక్రమం చేపట్టలేదని, ప్రజల ఇబ్బందులు తీర్చటానికే ముందుకు వచ్చామని ఆయన స్పష్టం చేశారు.

లక్షలాది ప్రజలకు సంబంధించిన అగ్రిగోల్డ్ సమస్య పరిష్కారానికి సీఎం చంద్రబాబుతో కలిసి కృషి చేస్తున్నామని తెలిపారు. సమస్య పరిష్కారానికి చంద్రబాబు, డీజీపీ సాంబశివరావు, కుటుంబరావు తదితర అధికారులు అందిస్తోన్న సహకారం మరువలేనిదన్నారు.

ఏపీ అభివృద్ధికి తమ వంతు సాయం అందిస్తామని హామీయిచ్చారు.

రాజకీయాలు మాట్లాడటానికి దేవాలయం వేదిక కాదని, మరోసారి వచ్చినపుడు రాజకీయాల గురించి మాట్లాడతానని అమర్‌సింగ్ అన్నారు.

## అశ్విన్ రిటైర్మెంట్‌కు ఓ లెక్కుంది!

### కుంబ్లే రికార్డు మాత్రం బద్దలుకొట్టను




దిల్లీ: టెస్టుల్లో 618 వికెట్లు సాధించినప్పుడు రిటైర్మెంట్ ప్రకటిస్తా నని భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తెలిపాడు. ఇప్పటి వరకు 52టెస్టులాడిన అశ్విన్ 52.4 స్ట్రైక్ రేటుతో 292 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. భవిష్యత్తులోనూ అశ్విన్ ఇదే ప్రదర్శన కొనసాగిస్తే భారత దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే రికార్డును బద్దలు కొట్టడం ఖాయంగా కనిపిస్తోంది. అయితే అశ్విన్ మాత్రం కుంబ్లే రికార్డును బద్దలుకొట్టేందుకు సిద్ధంగా లేనని, 618 వికెట్లు సాధించగానే రిటైర్మెంట్ ప్రకటిస్తానని.. అదే కుంబ్లే వంటి దిగ్గజ ఆటగాడికి ఇచ్చే గౌరవమని అశ్విన్ తెలిపాడు.

తాజాగా ఓ క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవంలో అశ్విన్ మాట్లాడుతూ... నేను మాజీ బౌలర్ అనిల్‌కుంబ్లేకు వీరాభిమానిని. టెస్టుల్లో భారత్ తరపున అతడు అత్యధికంగా 619 వికెట్లు తీశాడు. ముత్తయ్య మురళీధరన్(800), షేన్ వార్న్(708) తర్వాత కుంబ్లేనే టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడు. ఎప్పుడైతే నేను 618 వికెట్ సాధిస్తానో అదే నాకు చివరి టెస్టు అవుతుంది. వెంటనే టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తా. 619వ వికెట్ తీయాలని, కుంబ్లే రికార్డు బద్దలుకొట్టాలని మాత్రం ఆలోచించను. ఇదే అతనికి నేను ఇచ్చే గౌరవం. కుంబ్లే అంత గొప్ప ఆటగాడు. భారత్‌కు ఎన్నో విజయాలు అందించాడు. అని అశ్విన్ తెలిపాడు.

శ్రీలంక బౌలర్ రంగన హెరాత్ నా రోల్ మోడల్. నా దృష్టిలో అతడో గొప్ప బౌలర్. వయసుతో సంబంధం లేకుండా హెరాత్ అద్భుతంగా రాణిస్తున్నాడు. అతని నుంచి చాలా నేర్చుకోవాలి. జట్టు ఒత్తిడికిలోనైన అతను ఏమాత్రం ఆందోళన చెందకుండా బంతులేస్తాడు. అని అశ్విన్ చెప్పాడు.

## జవాన్ల వల్లే దేశం..దేశం వల్లే మనం

### సైన్యానికి లతామంగేష్కర్ భాయ్‌దూజ్ శుభాకాంక్షలు



ముంబయి: నేడు భాయ్‌దూజ్(భగిని హస్త భోజనం).

దీపావళి రెండో రోజు జరుపుకునే ఈ పర్వదినాన అక్కాచెల్లెళ్లు తమ అన్నదమ్ముల్ని ఇంటికి పిలిచి భోజనం పెట్టి, వారు ఎల్లప్పుడూ బాగుండాలని పూజలు చేస్తుంటారు. భాయ్‌దూజ్‌ను పురస్కరించుకుని ప్రముఖ గాయని లతా మంగేష్కర్ భారత జవాన్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫేస్‌బుక్‌లో ప్రత్యేక వీడియో సందేశాన్ని పోస్టు చేశారు.

భారత జవాన్లకు నమస్కారం. భాయ్‌దూజ్ శుభాకాంక్షలు. నేనూ మీ సోదరిమణుల్లో ఒకరినే. మీరంటే నాకు చాలా గౌరవం. మన జవాన్లు ఎల్లప్పుడూ ఆనందంగా, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నా. ఆ దేవుడు మిమ్మల్ని చల్లగా చూడాలి. జవాన్ల వల్లే ఈ భారతదేశం ఉంది. భారతదేశం వల్లే మనమంతా ఉన్నాం. ఇది నిజం. దేశం కోసం పోరాడుతున్న జవాన్లకు సెల్యూట్ చేస్తున్నాను. వారికి నాదో విన్నపం.. నా నుంచి ఏమైనా సాయం కావాల్సి వస్తే అడగండి, అందుకు నేను ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను. అని లతా మంగేష్కర్ తెలిపారు.

## కిడ్నాప్‌కు గురైన పాక్ జర్నలిస్టు జీనత్ ఆచూకీ చిక్కింది..



పెషావర్: రెండేళ్ల క్రితం కిడ్నాప్ అయిన పాకిస్థాన్ జర్నలిస్టు జీనత్ షెహజాదీ ఆచూకీ చిక్కింది. పాక్, ఆఫ్ఘన్ బోర్డర్ సమీపంలో ఆమెను రెస్క్యూ చేసినట్లు అధికారులు తెలిపారు. భారత్‌కు చెందిన ఇంజినీర్ హమీద్ అన్సారీ కేసును రిపోర్ట్ చేస్తున్న జర్నలిస్టు జీనత్‌ను గత రెండేళ్ల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. గూఢచర్యం కేసు కింద హమీద్‌ను పాక్ పోలీసులు అరెస్టు చేశారు. ఆఫ్ఘనిస్తాన్ నుంచి అతను అక్రమంగా పాక్‌లోకి ప్రవేశించినట్లు సమాచారం. అయితే హమీద్ కేసును జర్నలిస్టు జీనత్ రిపోర్ట్ చేసింది. డైయిలీ నహీ ఖబర్, మెట్రో న్యూస్ టీవీ ఛానల్‌కు.. 26 ఏళ్ల జీనత్ తన కథనాలను రిపోర్ట్ చేసేది. 2015లో లాహోర్‌లో ఆటోరిక్షాలో వెళ్తున్న ఆమెను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. గత ఏడాది మార్చిలో ఆమె సోదరుడు ఆత్మహత్య చేసుకున్నాడు. శిక్ష అనుభవిస్తున్న భారతీయ ఖైదీ స్వేచ్ఛ కోసం జర్నలిస్టు జీనత్ పోరాడిందని, ఆ కేసులోనే ఆమెను అడ్డుకునేందుకు ప్రయత్నాలు జరిగాయని, అందుకే ఆమెను ఎత్తుకెళ్లారని తెలుస్తున్నది. ప్రస్తుతం జర్నలిస్టు జీనత్ ఇప్పుడు ఫ్యామిలీ మెంబర్స్‌తో కలిసిందని పాక్ మానవహక్కుల సంఘం పేర్కొన్నది.

## విధుల్లో చనిపోయిన వారికి.. 40 లక్షల ఎక్స్‌గ్రేషియా



లక్నో: జాతీయ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. విధుల్లో ఉన్నపుడు ప్రాణాలు కోల్పోయిన పోలీసు అధికారులకు నష్టపరిహారాన్ని రెండింతలు చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆయన శనివారం లక్నోలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు.

విధుల్లో ఉన్నపుడు ప్రాణాలు కోల్పోయే పోలీసు అధికారులకు నష్టపరిహారాన్ని రూ. 20 నుంచి 40 లక్షలకు పెంచనున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా పోలీసు శాఖకు సంబంధించిన అవార్డుల సంఖ్యను 200 నుంచి 950కి పెంచుతామని ఆయన హామీయిచ్చారు. రాష్ట్రంలో శాంత్రిభద్రతలను మెరుగుపరచాలని, అందుకు పోలీసు శాఖ మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఇరాన్‌తో సంబంధాలపై భారత్ ఆలోచించుకోవాలి

వాషింగ్టన్: అవసరాలను బట్టి ఇరాన్‌తో సంబంధాలపై ఆలోచించుకోవాలని భారత్‌కు అమెరికా సలహా ఇచ్చింది. ఈ విషయాన్ని అమెరికా అధికారి కెన్ జస్టర్ పీటీఐకు తెలిపారు. ఇటీవల ట్రంప్ ఇరాన్ అణు కార్యక్రమంపై ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో దీనిపై ఆయన స్పందించారు. మీరు ఇతర దేశాల కంపెనీలతో వ్యాపారాలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ఆ కంపెనీల అంతిమ లబ్ధిదారు ఎవరో తెలుసుకోవాలి. ఉగ్ర సంస్థలకు ఆర్థిక మూలాలుగా నిలిచే కంపెనీలతో అప్రమత్తంగా వ్యవహరించాలి అని సదరు అధికారి పేర్కొన్నారు.

ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ ఆదీనంలోని కంపెనీలతో వ్యాపార సంబంధాలపై అమెరికా పలు దేశాలను హెచ్చరిస్తోంది.

ఇరాన్‌తో వ్యాపార సంబంధాలు పెట్టుకొన్నా.. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ బలోపేతం కాకుండా చూడాలి అని ఆయన చెబుతున్నారు.

# నా శ్రమ అయిన వారి కోసం కాదు..
# వరుణ్ గ్రూప్ కోసమే...



నా శ్రమ నా సంతానం కోసం కాదు.. వరుణ్ గ్రూప్ కోసమే.. అని అక్షర సత్యంగా కృషి చేసి ప్రారంభం నుంచి నేటి ఉన్నత స్థాయి వరకు అంచెలంచెలుగా ఎదిగి దేశంలో కోట్లాదిమంది ప్రశంసలు అందుకున్న వరుణ్ గ్రూప్ సేవలు ఎంతైనా అభినందనీయమే. ఇంతింతై.. వటుడింతై.. అనే నానుడి ప్రకారం ముందుగా 25 ఏళ్ల క్రితం కేవలం 29 మంది ఉద్యోగస్తులతో నాటి బెస్త ప్రాంతమైన ఇసకపట్నం (నేటి విశాఖ)లో వరుణ్ బజాజ్ పేరిట ప్రముఖ బజాజ్ కంపెనీ డీలర్‌షిప్‌ను వల్లూరుపల్లి ప్రభు కిషోర్ 1992లో నగరంలోగల సిరిపురం జంక్షన్‌లో స్థాపించడం జరిగింది. సిబ్బంది క్రమశిక్షణ, పని తీరు, సహచరుల సహాయ సహకారాలతో ఓ చిన్న వ్యాపార సంస్థగా ఆరంభమైన వరుణ్ బజాజ్ గడిచిన 25 సంవత్సరాలలో అంచెలంచెలుగా ఎదుగుతూ వరుణ్ గ్రూప్‌గా ఆవిర్భవించి ప్రస్తుతం 13,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ నేడు రెండు తెలుగు రాష్ట్రాలలోనూ ఆటో మొబైల్ రంగంలో అతి పెద్ద సంస్థగా వరుణ్ గ్రూప్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.



*దిగువస్థాయి సిబ్బందిని కూడా యాజమాన్యం కుటుంబ సభ్యులుగా చూసుకుంటారనడానికి ఈ సంఘటనే ఉదాహరణ*

*వరుణ్ బజాజ్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ సంస్థ చైర్మన్ ప్రభు కిషోర్‌తో పాటు రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న వరుణ్ బజాజ్ సిబ్బంది సిల్వర్ జూబ్లీ (25 వసంతాల) వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.*

## వరుణ్ గ్రూప్ స్థాపనకు బీజాలు :

విజయవాడ పట్టణంలో పద్మజ కమర్షియల్ కార్పొరేషన్‌ను ప్రభు కిషోర్ తండ్రిగారైన కేశవరావు చౌదరి 1950లో ప్రారంభించారు. తండ్రి వద్ద క్రమశిక్షణ కలిగి, ఆయన శిక్షణలోనే సొంతంగా 1982లో విజయవాడలో కాంటినెంటల్ బిల్డర్స్ పేరిట అపార్ట్‌మెంట్ల నిర్మాణం మొదలు పెట్టారు ప్రభు కిషోర్. 1986లో వరుణ్ ఫైనాన్స్‌ను ప్రారంభించారు. ఆటో మొబైల్ రంగంలో ఉన్న మక్కువతో అప్పటికే ద్విచక్ర వాహనాల్లో ప్రథమ స్థానంలో ఎనలేని డిమాండ్ కలిగి ఉన్న బజాజ్ ఛేతక్ స్కూటర్ డీలర్‌షిప్‌ను విశాఖలో 1992లో వరుణ్ బజాజ్ పేరిట స్థానిక సిరిపురం జంక్షన్‌లో షోరూమ్‌ను ప్రారంభించారు. ఆ రోజుల్లో బజాజ్ ఛేతక్ స్కూటర్‌ను కొనాలంటే పేపర్లలో ఫొటోలు చూసో, షోరూం అద్దాలలోంచి చూసి స్కూటర్లు కొనేవారు. మేము బజాజ్ ఛేతక్ డీలర్‌షిప్ తీసుకున్నాక క్రమశిక్షణ కలిగిన తమ సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ అప్పటి బజాజ్ స్కూటర్‌కు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని మిగతా డీలర్లకంటే వరుణ్ బజాజ్ కస్టమర్లకు వినూత్నంగా బజాజ్ స్కూటర్లను చూపిస్తూ టెస్ట్ డ్రైవ్ చేయించేందుకు అవకాశమిచ్చేవారు. స్కూటర్‌లను వాహనదారుడు స్వతహాగా పరీక్షించుకుని వారికి నచ్చిన స్కూటర్లను విక్రయించే వారు. మొదటి నుంచి వినియోగదారునిపట్ల అంకిత భావంతో పని చేయడమే వరుణ్ గ్రూప్‌నకు ఇంతటి ఆదరణ లభించిందనడంలో సందేహం లేదు. అప్పటి నుంచి ఆటో మొబైల్ రంగంలో ప్రతీ సంవత్సరం ద్విచక్రవాహనాల బజాజ్ అమ్మకాలలో పురోగతి సాధిస్తూనే వచ్చారు. 1996లో మారుతి కార్ల డీలర్‌షిప్‌లో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోనూ వ్యాపారాన్ని ప్రారంభించారు. తరువాత దశల వారీగా భారత్ బెంజ్, జెసిబి డీలర్‌షిప్‌లు వరుణ్ గ్రూప్ ఖాతాలో వచ్చి చేరాయి. ఏపీలో నెల్లూరు మినహా అన్ని జిల్లాల్లోనూ జేసీబీకి షోరూమ్‌లు ఉన్నాయి. జేసీబీకి రాష్ట్రంలో ఏకైక డీలర్‌షిప్ వరుణ్ గ్రూప్ కావడం విశేషం. ప్రతీ ఏటా 1.3 లక్షల వాహనాలు విక్రయిస్తూ సుమారు 5 వేల కోట్ల పైనే టర్నోవర్ చేస్తూ 20 లక్షల మంది వినియోగదారులకు వరుణ్ గ్రూప్ ద్వారా సర్వీసులు అందిస్తున్నాము.. వాహనయజమానులకు మరింత నాణ్యమైన సర్వీసును అందించేందుకు షోరూమ్‌లు, వర్క్‌షాప్‌ల సంఖ్యను పెంచుతున్నారు. ప్రతీ పనిలోనూ దైవత్వాన్ని చూసుకుంటూ శ్రద్ధాభక్తులతో పనిని సాగించాలని, వరుణ్ గ్రూప్‌లో ఉద్యోగుల క్రమశిక్షణకే మొదటి ప్రాధాన్యతనిస్తోంది. సంస్థలో పని చేసిన గేట్‌మేన్ నుంచి చైర్మన్ వరకూ అందరూ సమానమేనని అంతా ఒకేరకమన గౌరవ మర్యాదలు పాటిస్తూ విజయ సూచికగా అందరూ సమానమే అంటూ ఒకే రకైన యూనిఫారం ధరిస్తూ చిన్న పెద్దా తారతమ్యాలకు చోటులేకుండా వసుధైక కుటుంబంగా వరుణ్ గ్రూప్ వెలుగొందుతోంది. వరుణ్ గ్రూప్‌లో ప్రతీ ఒక్క సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించేందుకు సంస్థ యాజమాన్యం సిబ్బంది సంక్షేమానికి ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటోంది. సిబ్బంది ఆరోగ్యం, హౌసింగ్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ సంస్థలో తాను స్థాపించిన నాటి నుండి నేటి వరకూ తన వ్యాపారాభివృద్ధికి అహర్నిశలు పాటుపడిన కొంతమందిని ఉద్యోగుల సంక్షేమ కోసం గిఫ్ట్ బాండ్లను కూడా ప్రవేశపెడుతూ వరుణ్ గ్రూప్‌లో రిటైరైన (60 ఏళ్లు నిండాక) ప్రతీ ఒక్కరూ విశ్రాంత ఉద్యోగిననే బాధపడుకుండా వారి వారి స్థాయినిబట్టి బోర్డు సభ్యులకు కోటి రూపాయల నుంచి 25 లక్షల వరకు గిఫ్ట్ బాండ్లను అందజేస్తున్నారు. విశ్రాంత ఉద్యోగులకు ఈ బాండ్ల ద్వారా ఏటా 75 వేల నుంచి 3 లక్షల వరకు డివెడెండ్లను కూడా అందజేస్తున్నారు. అంతేగాకుండా ఎంప్లాయిస్ స్కీం సభ్యులకు (10 మందికి పైగా) 10 నుంచి 20 లక్షల వరకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారు.

**25 వసంతాల వరుణ్ బజాజ్ విజయ ప్రస్థానం**

**మచ్చలేని వ్యాపారం.. ఉద్యోగుల భద్రతే సంస్థ ధ్యేయం**

**సెక్యూరిటీ నుంచి చైర్మన్ వరకూ అందరూ సమానమే..**

**వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్ మనసులో మాట**

**వరుణ్ గ్రూప్ వార్షిక టర్నోవర్ 5 వేల కోట్లు**

**వరుణ్ గ్రూప్ అమ్ములపొదిలో ప్రభు సన్స్ ట్రస్ట్!**

**నిరుపేదలపాలిట వైద్యకల్పతరువు వరుణ్ హెల్త్ సెంటర్లు**

ఏ వ్యాపార రంగంలోనైనా ఒడిదుడుగులకు ఆస్కారం ఉంటుంది. కానీ, సంస్థను ప్రారంభించిన నాటి నుండి మొక్కవోని దీక్షతో కార్మిక శ్రేయస్సే పెట్టుబడిగా, వినియోగదారుల ఆదరాభిమానాలే మూలధనంగా అంచెలంచెలుగా ఎదుగుతూ వివిధ వ్యాపార సంస్థలలో గత 40 సంవత్సరాలుగా నమ్మిన సిద్ధాంతాన్ని మరువకుండా సాగిస్తున్న ఈ ప్రయాణంలో వరుణ్ బజాజ్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తనను నమ్ముకున్న ప్రతీ ఒక్కరికీ నేనున్నాననే ధైర్యాన్ని కలగజేస్తున్నాను.

## వరుణ్ అమ్ములపొదిలో ప్రభు సన్స్ ట్రస్ట్!

రానున్న కాలంలో వరుణ్ గ్రూప్ మరింత ఉజ్వలంగా ప్రకాశిస్తూ గ్రూప్‌లో ఉన్న అన్ని కంపెనీలు ఒకే ట్రస్ట్ పరిధిలోకి రావాలనే సంకల్పంతో టాటా సన్స్ స్ఫూర్తితో ప్రభు సన్స్ పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేయాలని సంకల్పం చేశారు. ఈ ట్రస్ట్‌లో 13 మంది శాశ్వత సభ్యులుంటారు. సింహభాగమైన నలుగురు సభ్యులు వరుణ్ గ్రూప్ సీఎండీ కుటుంబ సభ్యులే ఉంటారు. సంస్థలో ఏ నిర్ణయమైనా వారంతా కలిసి ఏకగ్రీవంగా నిర్ణయిస్తారు. భావితరాలకు వరుణ్ గ్రూప్ మార్గదర్శకంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఈ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి ఆ పరిధిలోకి వరుణ్ గ్రూప్ సంస్థలన్నియు చేర్చబడే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## నవరత్నం కేశవరావు ఛారిటబుల్ ట్రస్ట్ వరుణ్ హెల్త్ సెంటర్‌లో నామమాత్రపు ధరలకే వైద్య సేవలు...



నవరత్నం కేశవరావు ఛారిటబుల్ ట్రస్ట్
**వరుణ్ హెల్త్ సెంటర్**
పేద ప్రజలు ఇక్కడ వి.ఐ.పి.లు

ఆటో మొబైల్ రంగంలో అగ్రగామిగా ఉన్న వరుణ్ గ్రూప్ సమాజంలోని పేదలకు తన వంతు సేవలను బాధ్యతగా అందించాలనే లక్ష్యంతో నవరత్నం కేశవరావు ఛారిటబుల్ ట్రస్ట్ వరుణ్ హెల్త్ సెంటర్ ద్వారా గత ఆరేళ్లుగా రోగులకు నామమాత్రపు ధరలకు వైద్య సేవలు, వైద్య పరీక్షలు, మందులు అందించే కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహిస్తోంది. ఈ వైద్య సేవలు నిరంతరం కొనసాగేలా సమగ్ర ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తున్నారు. వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రారంభించిన నవరత్నం కేశవరావు ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా దశాబ్దాల క్రితమే కృష్ణా జిల్లా విజయవాడ సమీపాన కోరంకిలో అనాథ శరణాలయాన్ని నిర్వహిస్తున్నారు. తరువాత నిరుద్యోగ పేద యువతకు ఉపాధి కల్పన కోసం వరుణ్ ట్రైనింగ్ సెంటర్‌లను విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో ఏర్పాటు చేశారు. ఈ ఒక్కటే సరిపోదు.. ఇంకా ఏదైనా సమాజ సేవ చేయాలనే సంకల్పంతో ఆరు సంవత్సరాల క్రితం వరుణ్ గ్రూప్ తన ఛారిటబుల్ సంస్థ ద్వారా పేదలకు వైద్య సేవలందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వివిధ ప్రాంతాలలో వరుణ్ హెల్త్ సెంటర్‌ల ద్వారా రోజుకు 1500 మందికి తగ్గకుండా ఉత్తమ వైద్య సేవలందించాలన్నది వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్ లక్ష్యంగా నిర్ణయించుకుని ఇందుకు దశల వారీగా పథకాన్ని రూపొందించి వాటి అమలు జరిగే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ముందుగా 2010 సెప్టెంబర్ 22న విశాఖ నగరంలో వీఐపీ రోడ్డులో నవరత్నం కేశవరావు ఛారిటబుల్ వరుణ్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. తరువాత 2013 ఏప్రిల్ 18న గాజువాక, 2014 జనవరి 24న కృష్ణా జిల్లా నిడదవోలు, 2014 ఏప్రిల్ 22న శ్రీకాకుళం, 2015 భీమిలి, 2016 నర్సీపట్నంలలో ఈ వరుణ్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ ఆరు హెల్త్ సెంటర్‌లలో వైద్య పరీక్షలతో పాటు క్లినికల్ ల్యాబ్ పరీక్షలు చేపట్టడంతో పాటు నామమాత్రపు ధరకు మందులందించే జీవనధార ఫార్మసీ కూడా అందుబాటులో ఉంచారు. హెల్త్ సెంటర్‌లలో ఓపీ విభాగంలో జనరల్ ఫిజిషియన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, పీడియాట్రిక్ తదితర వైద్యాలకు సంబంధించి నిష్ణాతులైన వైద్యులు ఉదయం, సాయంత్రం నిర్దేశించిన వేళలలో అందుబాటులో ఉంటారు. ఈ హెల్త్ సెంటర్‌లో నిరుపేదలకోసం ఏర్పాటు చేసినవి కనుకనే వీటిల్లో తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న వారికి సంబంధిత డాక్టర్ల వైద్య పరీక్షలు కేవలం రూ. 20/-లకే అందిస్తున్నారు. పేదల కోసం ఏర్పాటు చేసిన ఈ వరుణ్ హెల్త్ సెంట్‌ర్‌లలో మధ్య తరగతి, ఆపై వర్గాల రోగులు వచ్చి కూడా వైద్య సేవలు తీసుకుంటున్న వారికి అభ్యంతరం చేయడం లేదు. అయితే ఉన్నత వర్గాలకు చెందిన రోగుల నుంచి వైద్య పరీక్షల నిమిత్తం కేవలం 40/- రూపాయలు వసూలు చేస్తున్నారు. బయటి ఇతర క్లినిక్‌లతో పోల్చినా ఈ మొత్తం చాలా తక్కువే. ఇక క్లినికల్ ల్యాబ్ విభాగంలో హీమటాలజీ, పెథాలజీ, మైక్రో బయాలజీ, సైటాలజీ, ఎండో క్రోనాలజీ, రేడియాలజీ, బయో కెమిస్ట్రీ విభాగాలకు సంబంధించి పరీక్షలు చేసి ఆయా రిపోర్టులను రోగులకు నామమాత్రపు ధరలకే అందిస్తున్నారు. ఎండో క్రోనాలజీలో అన్ని రకాల హార్మోన్లను కనుగొంటున్నారు. వీటిలో ప్రధానమైన థైరాయిడ్, కార్డియాక్, రీప్రొడక్టివ్, క్యాన్సర్ తదితర లక్షణాలను ముందుగానే కనుగొనే పరీక్షలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. ఒక్క మాలో చెప్పాలంటే ఈ వరుణ్ హెల్త్ సెంటర్‌లలోని అన్ని క్లినికల్ ల్యాబ్‌లలో అన్ని ప్రధాన పరీక్షలతో పాటు రేడియాలజీలో డిజిటల్ ఎక్స్‌రే, ఈసీజీ, హెస్టిరోసల్ఫినోగోగ్రామ్ పరీక్షలు చేపడుతున్నారు. ఈ క్లినికల్ ల్యాబ్ పరీక్షలకు అత్యంత నాణ్యతా ప్రమాణాలున్న

వైద్య పరికరాలు వినియోగిస్తుండడంతో వీటి పరీక్షా ఫలితాలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అత్యంత ఖచ్చితత్వంతో ఉంటున్నాయి.,



**వరుణ్ బజాజ్ 25వ వార్షికోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్, వరణ్ బజాజ్ సిఇఓ ఆడారి శ్రీనివాస్**



**మారుతున్న కాలంలో ప్రస్తుతమున్న క్లినికల్ ల్యాబరేటరీని మరింత అభివృద్ధి చేస్తూ అత్యాధునిక వసతుల కల్పనతో ఈ మధ్యకాలంలో వీఐపీ రోడ్డులో ఉన్న వరుణ్ హెల్త్ సెంటర్‌నందు రోగులకు మరింత నాణ్యమైన బయోకెమిస్ట్రీ రక్తపరీక్షలు అందించాలనే ఉద్దేశ్యంతో జర్మనీ నుండి ఫ్యూర్లీ ఆటోమేటిక్ బయోకెమిస్ట్రీ ఎనలైజర్‌ను ప్రారంభించడం జరిగింది.**

## వరుణ్ హెల్త్ సెంటర్ జీవన్‌ధారా ఫార్మసీలు :

వరుణ్ హెల్త్ సెంటర్‌కు అనుసంధానంగా అదే ప్రాంగణంలోనే అత్యంత తక్కువ ధరలకు ప్రాణధార మందులు అందించే జీవనధార ఫార్మసీలు కొనసాగుతున్నాయి. వీటిల్లో 460 కేటగిరీలకు సంబంధించి జనరిక్ మందులు అందుబాటులో ఉన్నాయి. వీటిలో అన్ని ప్రధాన రోగాలకు సంబంధించి ప్రధానమైన మందులన్నీ అందుబాటులో ఉంటున్నాయి. ఈ వరుణ్ హెల్త్ కేర్ జీవన్‌ధార ఫార్మసీలో మందులు సుమారు 80 శాతం తక్కువ ధరకు లభిస్తాయి. హెల్త్ సెంటర్‌లు, జీవనధార ఫార్మసీలు అన్నియు కూడా పరిశుభ్రమైన సువిశాలమైన భవనంలోనే నడుపుతుండడం వరుణ్ హెల్త్ సెంటర్‌ల ప్రత్యేకత. అన్ని హెల్త్ సెంటల్‌లలో సిబ్బంది వారి వారి రంగాలలో సుశిక్షితులైన వారే ఉండడం విశేషం. వరుణ్ గ్రూప్ అంటే క్రమశిక్షణకు మారుపేరు. ఆ క్రమశిక్షణే ఇక్కండి సిబ్బంది పాటిస్తూ హెల్త్ సెంటర్‌లకు, ఫార్మసీలకు వచ్చే వారి పట్ల అత్యంత వినయంగా ఉంటా వారికి గౌరవంగా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం ఆరు హెల్త్ సెంటర్‌లు వాటికి అనుబంధంగా ఉన్న జీవనధార ఫార్మసీ ద్వారా రోజుకు సముమారు 1500 మంది వైద్య పరీక్షలు, క్లినికల్ పరీక్షలు, మందుల కొనుగోళ్ల ద్వారా లబ్ధిపొందుతున్నారు. త్వరలోనే విజయవాడ, విజయనగరంలో వరుణ్ హెల్త్ సెంటర్‌లను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

దీంతో రోజుకు 2 వేల మందికి వైద్య సేవల లక్ష్యానికి వరుణ్ గ్రూప్‌నకు చెందిన నవరత్నం కేశవరావు ఛారిటబుల్ ట్రస్ట్ వరుణ్ హెల్త్ సెంటర్ చేరువ అవుతుంది.

## వరుణ్ గ్రూప్ చేయూత

కార్పొరేట్ వ్యాపారమే కాదు.. సామాజిక సేవ తన బాధ్యతగా భావించి చేపట్టిన హెల్త్ సెంటర్‌లకు వరుణ్ గ్రూప్ భారీగానే చేయూతనిస్తోంది. ఇప్పటి వరకు ఏర్పాటైన ఆరు హెల్త్ సెంటర్‌లకు అత్యంత పరిశుభ్ర విశాల భవనాలు, అత్యాధునిక వైద్య పరీక్షల యంత్ర సామగ్రి, ఫర్నీచర్ తదితర మౌలిక సదుపాయాలు సమకూర్చింది. ఒక్కో హెల్త్ సెంటర్‌కు ఈ సదుపాయాల కోసం దాదాపు కోటి రూపాయల వ్యయం చేశారు. అంతేగాక ఒక్కో హెల్త్ సెంటర్ నిర్వహణకు నెల నెలా రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని వరుణ్ గ్రూప్ అందిస్తోంది. హెల్త్ సెంటర్‌లు పూర్తిగా స్వయం ప్రతిపత్తి సాధించే వరకూ ఈ ఆర్థిక సహాయాన్ని వరుణ్ గ్రూప్ నుంచే కొనసాగిస్తుంది.

**సామాజిక బాధ్యతతో**
**ఏడాదికి 6లక్షల పేద ప్రజలకు అందుబాటు ధరలో వైద్యసేవలు... తద్వారా పేదలకు రూ. 15కోట్ల ఆదా**

**ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం అంతమాత్రమే. కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం నిరుపేదకు, సామాన్యునికీ అందనంత ఎత్తులో ఉంది. బయట జరుగుతున్న అనేక పరిణామాలు గమనించిన, మానవతా విలువలు కలిగిన వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్ తన తల్లిదండ్రుల పేరిట నవరత్నం కేశవరావు ఛారిటబుల్ ట్రస్ట్ వరుణ్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించి నిరుపేదలకు నామమాత్రపు ధరకు వైద్య పరీక్ష, క్లినికల్ ల్యాబ్ పరీక్షలు అతి తక్కువ ధరలకు మందులు అందించాలనే లక్ష్యంతో ఈ వైద్య సేవ కార్యక్రమాలను నిర్విఘ్నంగా దశాబ్దాల కాలంగా కొనసాగేటట్లు ఏర్పాట్లు చేశారు.**

## వరుణ్ గ్రూప్‌తో విజయభాను అనుబంధం

***ఆటోమొబైల్ రంగంలో 25 వసంతాలు పూర్తి చేసుకున్న వరుణ్ గ్రూప్ సంస్థ యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ వరుణ్ గ్రూప్‌తో తనకున్న పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు విజయభాను దినపత్రిక చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బి. చంద్రశేఖర్. తాను మొదటిగా కొనుగోలు చేసిన మారుతి 800 కారును వరుణ్ మారుతీ షోరూంలోనే కొనుగోలుచేశానని గుర్తుచేసుకున్నారు.***

***వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్ చేతులమీదుగానే కారు తాళాలను అందుకున్నానని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.***



Editor : Bete Sai Trilok, Printed and Published by Bete Chandra Sekhar on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from D.No:58-3-15/1A, Atchamma Street, Patamata, Vijayawada-520 010, A.P. and Printed at **VIJAYABHANU PRESS,** D.No.9-3-17, Pithapuram Colony, Visakhapatnam -530 003, RNI No.APTEL/2008/24468, ★ e-mail: vijayabhanudaily@gmail.com